SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA ■ MADRAS

ఆంధ్రపత్రిక

పండిత
డి.గోపాలాచార్యులవారి
అరుణా — స్త్రీల ఆరోగ్యానికి
బాలప్రాశ — బిడ్డల టానికు
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం (ప్రై.) లిమిటెడ్
100 డివిన్ రోడ్, మదరాసు-17

303829

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ౨౪౫౫ విజయవాడ సోమవారం 24-5-1971 Regd. N. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 53 6 పుటలు 15 పైసలు

మతకలహాలు, వేర్పాటుచర్యలు అణచివేతకు కేంద్రానికి అధికారాలు

పార్లమెంటు ఈ సమావేశాలలో



'నేను మంత్రివర్గంలోనుంచి బయటపడి ఇంతకాలం అయింది! ఈ సమస్య పరిశీలనకోసం మా ఊరొస్తే బావుణ్ణు'

కొత్త బిల్లు ప్రతిపాదన

దేశీయాంగ కార్యదర్శి ప్రకటన

శ్రీనగర్, మే 23:

దేశంలోని ఏ ప్రాంతంలోనైనా మతకలహాలు, వేర్పాటు కార్యకలాపాలను తీవ్రంగా అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని కేంద్ర దేశీయాంగ శాఖ కార్యదర్శి శ్రీ గోవింద నారాయన్ నేడు ప్రకటించారు.

జమ్ముకాశ్మీర్‌లో అయిదురోజులపాటు పర్యటించి రాష్ట్ర ప్రభుత్వాధికారులతో విస్తృతంగా చర్చలు జరిపిన అనంతరం శ్రీ నారాయన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, మతకలహాలను అణచివేసేందుకు ప్రభుత్వానికి విస్తృతాధికారాలు కల్పిస్తూ పార్లమెంటు వచ్చే సమావేశంలో కొత్త శాసన చర్యలు తీసుకొనడం జరుగుతుందని తెలియజేశారు.

కల్లోలిత ప్రాంతాల (ప్రత్యేక న్యాయస్థానాల) బిల్లుగా పేర్కొనబడే ఈ శాసనం కింద మతకలహాలకు కారకులైన వారిపై క్లుప్తంగా విచారణ జరిపి మూడేండ్లవరకు వారికి శిక్షలు విధించడానికీనూ ప్రత్యేక న్యాయస్థానాలను నెలకొల్పుతారని ఆయన అన్నారు.

ఈ బిల్లుకింద మత విద్వేషాలు నెలకొనే ప్రాంతాలను కల్లోలిత ప్రాంతాలుగా ప్రకటించి, నేరస్థులను శిక్షించడానికి ప్రత్యేక న్యాయస్థానాలు నెలకొల్పడం జరుగుతుందని శ్రీ నారాయన్ వివరించారు.

మతకలహాలకు దారి తీసే కొన్ని పరిస్థితులను చట్టం పరిధిలోకి తీసుకొనినప్పుడు భారతీయ శిక్షాస్మృతిలోని కొన్ని నిబంధనలు ముఖ్యంగా 153—ఎ సెక్షన్‌ను సవరించాలని తలపెట్టారు.

వేర్పాటు కార్యకలాపాలను సహించరాదని విద్రోహకార్యాలు, తిరుగుబాటు చర్యలను అనుమతించరాదని, భారత్ ఏ ప్రాంతంలోను కూడా మత కలహాలను చెలరేగనీయరాదన్నది దేశీయాంగశాఖ ప్రాథమిక లక్ష్యమని శ్రీ నారాయన్ వివరించారు.

ఏ ప్రాంతంలోనైనా మత కలహాలకు సంబంధించిన సూచనలు కానవస్తే వాటిని సమూలంగా అణచి వేయడానికి కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని ఆయన పునరుద్ఘాటించారు.

—:o:—

శరణార్థుల సమస్య పరిష్కారానికి చర్యలు

విదేశాలకు రక్షణ మంత్రి జగ్జీవన్ రాం విజ్ఞప్తి

కలకత్తా, మే 23: లక్షలాది ప్రజలను తమ నివాసాలనుంచి తరిమివేసే అమానుషమైన నిధానాన్ని పాకిస్తాన్ కొనసాగించినట్లయితే కనివిని ఎరుగని రీతిలో భారత్‌కు తరలి వచ్చేతూర్పుబెంగాల్ శరణార్థుల సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు ఇతర చర్యలు ఏమి తీసుకోవాలో ప్రపంచంలోని వివిధ దేశాలు పరిశీలించాలని రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు అన్నారు.

పెట్రాపోల్‌వద్ద శరణార్థుల శిబిరాలను సందర్శించిన అనంతరం శ్రీ జగ్జీవన్‌రాం 24 పరగణాలలోని బన్‌గోవన్ వద్ద విలేకరులతో ప్రసంగించారు.

బాధలకు గురిఅవుతున్న లక్షలాది మంది ప్రజానీకం తమ స్వస్థలాలకు తిరిగి వెళ్లేందుకు తూర్పు బెంగాల్‌లో అమానవీయ పరిస్థితులను వెంటనే కల్పించవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వానికి నచ్చచెప్పవలసిందని ఇదివరకే వివిధ దేశాలను మనం కోరామని ఆయన అన్నారు.

అయినా పాకిస్తాన్ తన అమానుషమైన విధానాన్ని కొనసాగిస్తే ఈ తీవ్ర మానవ పరిష్కారానికి ఏమి చర్యలు తీసుకోవాలో వివిధ దేశాలు పరిశీలించాలని ఆయన అన్నారు.

ప్లెబిసైట్ ఫ్రంట్‌పై ఆంక్షలు రద్దుకావు

దేశీయాంగ కార్యదర్శి ప్రకటన

శ్రీనగర్, మే 23: వేర్పాటుకోరుతున్న జమ్ముకాశ్మీరు ప్లెబిసైట్ ఫ్రంట్‌పై విధించిన ఆంక్షలను తొలగించాలని ప్రస్తుతం కేంద్రప్రభుత్వం అనుకోవటం లేదని దేశ వ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయన్ నేడు విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

రాష్ట్రంలో అయిదు రోజుల పర్యటన అనంతరం ఆయన ఢిల్లీకి బయలుదేరే ముందు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో తలెత్తే పరిస్థితులనుబట్టీ, యీ అంశంపై వివరణ జరుపుతున్న ట్రిబ్యునల్ తీర్పుపైనను కేంద్రం నిర్ణయం ఆధారపడి వుంటుందని శ్రీ నారాయన్ అన్నారు.

జమ్ము కాశ్మీరులో ప్రవేశించరాదంటూ సేక్‌అబ్దుల్లా పై విధించిన ఆంక్షలను రద్దు చేయడం గురించి ప్రత్యేకంగా యీ విషయంలో నిర్ణయం తీసుకోవలసింది రాష్ట్ర ప్రభుత్వమే నన్నారు.

'సేక్‌పై ఆంక్షలను రద్దు చేయాలని కేంద్రం సలహా యిచ్చినట్లు వార్తలను ఆయన ఖండించారు.

—:o:—

రష్యానుంచి 40 వేల టన్నుల న్యూస్‌ప్రింట్

71-72 లో కొనుగోలుకు భారత్ ఒప్పందం

మాస్కో, మే 23: 1971—72 సంవత్సరంలో సోవియట్ యూనియన్‌నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల న్యూస్‌ప్రింట్ కొనుగోలు చేయటకు భారత్ అంగీకరించింది

శ్రీ కె. ఎన్. బామ్‌జాయ్ నాయకత్వాన మాస్కో వెళ్లిన భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గం రు. 5.71 కోట్ల మేరకు విలువ వున్నట్లు అంచనా వేయబడిన ఖరారునామాపై నిన్న సంతకాలు చేయటం జరిగింది.

అనేక సంవత్సరాలనుంచీ భారత్‌కు రష్యా న్యూస్‌ప్రింట్ ప్రధాన సప్లయిదారుగా వుంటున్నది.

ఇక్కడ న్యూస్‌ప్రింట్ కొనుగోలుకు సంబంధించి సంప్రతింపులు జరిపిన భారత ప్రభుత్వ ప్రతినిధివర్గం 23 న అవగా ఈ రోజు వార్సా వెడుతున్నది. స్వదేశం తిరిగి వచ్చే ముందు యీ ప్రతినిధివర్గం ప్రాగ్ కూడా సందర్శించనున్నది.

అగర్తలా సమీపంలోని శాబ్రూమ్ శిబిరంలో బాంగ్లా శరణార్థులు.

బీహారు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరణ

ఇద్దరు సంస్థా కాంగ్రెసు శాసన సభ్యుల ప్రకటన :

పాట్నా, మే 23: బీహార్ సంస్థాకాంగ్రెసు మాజీ కోశాధికారి, శాసనసభ్యుడు అయిన శ్రీ మైథిలీక్రుమార్ సిన్హా పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి కొత్త కాంగ్రెసులో చేరారు.

పి. టి. ఐ. విలేఖరితో శ్రీ సిన్హా ప్రసంగిస్తూ ఎస్. ఎన్. పి. నాయకత్వంలో గల రాష్ట్రప్రభుత్వానికి తాము మద్దతును ఉపసంహరించుకున్నట్లు తాము రాష్ట్ర గవర్నర్ శ్రీ దేవ్‌కాంతబారువాకు లేఖ వ్రాసినట్లు కూడా తెలియజేశారు.

మరో సంస్థా కాంగ్రెసు సభ్యుడు కుమారీ కాళికాసింగ్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు.

సంయుక్త విధాయకదళ్ ప్రభుత్వాన్ని బలపర్చవలదని ఆయన సంస్థాకాంగ్రెసు శాసన సభ్యులను కోరారు.

తూర్పుటర్కిష్ రాష్ట్రాల్లో భూకంపంవల్ల 334 మంది మరణం

విశేషంగా ఆస్తినష్టం: కమ్యూనికేషన్లు విచ్ఛిత్తి: సహాయ కార్యక్రమాలకై సైన్యం తరలింపు

ఇస్తాంబుల్, మే 23:

తూర్పు టర్కీ ప్రాంతంలో గతరాత్రి తీవ్రమైన భూకంపం సంభవించింది. ఆస్తినష్టం, ప్రాణనష్టం విశేషంగావున్నట్లు ఇక్కడకు అందిన తొలివార్తలు తెలుపుతున్నవి. ఈ భూకంపంలో 334 మంది మరణించినట్లు ప్రధాని నిహాట్ ఇరామ్ చెప్పారు.

తూర్పుటర్కిష్ రాష్ట్రాలైన ఎర్జురమ్, ఎర్జిన్‌కాన్, దుసెలి, నాన్, దియార్బాకిర్, అదియామన్, బిట్‌లిస్‌లలో తీవ్రభూకంపం సంభవించినట్లు తెలియ వచ్చింది.

భూతలకేంద్రం ప్రకారం రాత్రి 10—15 గంటలకు ఈ భూకంపం సంభవించినదని, తూర్పుటర్కీలో కమ్యూనికేషన్లు విచ్ఛిన్నమైనవని ఈ వార్తలు తెలుపుతున్నవి.

ఆ ప్రాంతాలకు సైన్యాలను పంపించాం. ఆస్తినష్టం, ప్రాణనష్టం విశేషంగా జరిగినట్లు ఎలార్గిన్, బింగోల్ రాష్ట్రాల గవర్నర్ల నుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ భూకంపంవల్ల టర్కీలోని ఒక్క పట్టణంలోనే కొన్ని వందల మంది మరణించివుంటారని భావిస్తున్నట్లు వార్తలు తెలుపుతున్నవి.

ఇస్తాంబుల్‌కు తూర్పుగా వెయ్యిమైళ్ళ దూరంలోని బింగోల్ పట్టణంవద్ద కేంద్రీకృతమైన ఈ భూకంపం తుర్కీ సీరియాలో కొంతభాగాన్ని కూడా కంపింపచేసినట్లు తెలుస్తున్నది.

ప్రాణనష్టం విశేషంగా సంభవించినట్లు బింగోల్ గవర్నర్ తెలిపారని అనటోలియన్ వార్తా సంస్థ తెలిపింది.

నర్సంకారణంగా మోయు కార్యక్రమాలకు ఆటంకంకలిగి, నిధిలావళ్లపలుచుకుని మృతుల భవితకు కార్యాలు తీయుండంకష్టమవుతున్నదని గవర్నర్ చెప్పారు.

బింగోల్ పట్టణంలో 80 శాతం భవనాలు బాగా దెబ్బతిన్నవని ఇక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నవి. టవుస్‌హాలు, జైలు, మురాత్‌పేట సంతా కూలిపోయినవి.

శరణార్థులపట్ల పాక్ వైఖరిలో మార్పు

యాహ్యాఖాన్ ప్రకటనపై ఢిల్లీలో దౌత్యవర్గాల అభిప్రాయం

న్యూఢిల్లీ, మే 23: విజృంభిస్తున్న బెంగాల్ శరణార్థులు స్వదేశానికి తిరిగి రావాలని జనరల్ యాహ్యాఖాన్ నిన్న ప్రకటించిన అభ్యర్థన, శరణార్థుల విషయంలో పాకిస్తాన్ అనుసరిస్తూవస్తున్న వైఖరిలో మార్పును సూచిస్తున్నట్లు ఇక్కడ దౌత్య పరిశీలకులు భావిస్తున్నారు.

భారత్‌లో తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన శరణార్థు లెవరూ లేరని, సరిహద్దు దాటిన వారు కొద్దిమంది అక్రమ ప్రవేశకులు మాత్రమేనని, పాకిస్తాన్ చేస్తూవచ్చిన వాదాన్ని వీరు ఈ సందర్భంగా ప్రత్యేకించి గుర్తించారు.

పాకిస్తాన్ పుష్టించిన సమస్య తీవ్రతను, విపరీత పరిణామాన్ని అంతర్జాతీయ సమాజం గుర్తించిన పక్షంలో పాకిస్తాన్ ప్రభుత్వ వైఖరిలో ఈ మార్పు వచ్చిందని, పరిశీలకులు భావిస్తున్నారు.

తూర్పు బెంగాల్ నుంచి లక్షలాది ప్రజలను భారత్‌లోకి తరిమివేయడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాన్ని చూస్తూ ఊరుకోజాలమని భారత్ పుష్టం చేస్తున్నది.

వివిధ విమానాశ్రయాలు, రేవులలో పారిశ్రామిక భద్రతాదళాల ఏర్పాటు

త్వరలో విశాఖరేవులో కేంద్ర దళం నియామకం

మద్రాసు, మే 23: విశాఖపట్నం రేవు భద్రతకై త్వరలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాన్ని అక్కడ నియమిస్తారని తెలుస్తున్నది.

కలకత్తా, బొంబాయి, కొచ్చిన్ రేవులలో యిప్పుడు యీ దళాలే భద్రతా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. బొంబాయి రేవు విషయంలో యింకా సంప్రతింపులు జరుగుతున్నాయి

న్యూఢిల్లీలోని పాలం విమానాశ్రయంలో భద్రత బాధ్యతను కేంద్ర పారిశ్రామిక భద్రతా దళానికి అప్పగించినట్లు మద్రాసులోని యీ దళం ప్రాంతీయ కార్యాలయం ద్వారా తెలుస్తున్నది.

పాలం విమానాశ్రయంలో భద్రతాధికారుల నియామకం యిప్పుడు జరుగుతున్నది. దేశంలోని మిగిలిన విమానాశ్రయాలలో కూడ యీ కేంద్ర దళం నియామకం త్వరలో జరుగుతుంది.

విమానాశ్రయాలలో పౌరయానవిభాగాలు, ఇతర విభాగాలను యీ దళాలు కాపలా కాయటమే కాకుండా విమాన ప్రయాణీకులందరినీ తనిఖీ చేసే కార్యక్రమం కూడా నిర్వహిస్తారు.

పార్లమెంటు చేసిన చట్టంద్వారా 1968లో యీ కేంద్ర భద్రతాదళం ఏర్పాటు అయింది. పారిశ్రామిక సంస్థల భద్రతకు యీదళం ఏర్పాటుఅయింది. అయితేప్రజ్యా సంస్థలు, పార్లమెంటు నిర్ణయించిన యితర సంస్థలలో దీనిని ఏర్పాటుచేయటానికి వీలున్నది. దేశీయాంగశాఖ నిర్ణయించిన పరుసక్రమాన్నిబట్టి, వివిధ సంస్థలకు యీ దళాలను పంపుతారు.

ఈ దళ సభ్యులు తమ సంస్థలలో కూడా భద్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా సంస్థలు కోరివున్నాయి.

ఈ దళం దక్షిణాది ప్రాంతీయ కార్యాలయం 1970లో మద్రాసులో ఏర్పాటు అయింది. ఆంధ్రప్రదేశ్, మైసూరు, తమిళనాడు, కేరళ, మహారాష్ట్రలకు యిది వర్తిస్తుంది. ఇంతవరకు యీ ప్రాంతీయ కార్యాలయంలో 620 మందికి శిక్షణ పూర్తి అయికది. యిప్పుడు 450 మంది శిక్షణ పొందుతున్నారు. జూలైలో మరో 520 మందిని శిక్షణకై తీసుకుంటారు.

హైదరాబాద్‌లోని సింథటిక్స్ అండ్ కెమికల్స్ కర్మాగారంతో సహా దక్షిణ ప్రాంతంలోని పలుకర్మాగారాలలో కేంద్ర భద్రతా దళం భద్రత చర్యలను జరుపుతున్నది.

నందదేవి శిఖర ఆరోహణ యత్నం మధ్యలో విరమణ

న్యూఢిల్లీ, మే 23: నందదేవి శిఖరారోహణ ప్రయత్నాన్ని గుజరాత్‌బృందం విరమించుకున్నది. ఈ బృందతోషిమట్ తిరిగి వచ్చింది. పామాన్లు మోసే పోర్టర్‌లు కొరత మూలంగా యీ బృందం వారు ధరణి శిబిరం (క్యాంప్) దాటి ముందుకు వెళ్ళలేకపోయారు అని 21వ తేదీన పంపబడిన సమాచారం వలన తెలుస్తున్నది. బాగా మంచు పడుతూ వుండటంవలన బృందాన్ని విడిచిపెట్టి, పోర్టర్‌లు వెళ్ళిపోయారు. నిధికోసం బృందం సభ్యులు 8 రోజులు ఆగారు కాని వారు తిరిగి రాలేదు.

ధరణి క్యాంపు ఎంత ఎత్తో ఆ సమాచారం తెలియ చేయలేదు.

బంగ్లాప్రజల భద్రతపై యాహ్యాకు నచ్చచెప్పాలి

సాదత్‌కు శ్రీమతి గాంధి విజ్ఞప్తి: యు. ఎ. ఆర్. అధ్యక్షునికి ప్రత్యేక లేఖ

కైరో, మే 23: తూర్పు బెంగాల్‌లో ఏర్పడిన తీవ్రమైన పరిస్థితి దానివలన భారత ఉపఖండంలో ఏర్పడిన పరిణామాలను గురించి ప్రధానంగా తెలియజేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యు ఏ ఆర్. అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్‌కు వ్యక్తిగతంగా ఒక లేఖ వ్రాశారు.

ఆ లేఖలోని అంశాలు వెల్లడి కాలేదు. అయితే తూర్పుబెంగాల్‌లో రక్తపాతం నిరోధించి, అక్కడి ప్రజలకు భద్రతకు హామీ యివ్వవలసిందిగా పాకిస్తాన్ అధ్యక్షునికి నచ్చచెప్పవలసిందిగా శ్రీ సాదత్‌ను భారతప్రధాని కోరినట్లు తెలుస్తున్నది.

యు. ఏ. ఆర్ యింటేవలి చరిత్రలో అతి తీవ్రమైన రాజకీయ సంక్షోభం నుండి శ్రీ సాదత్ విజయవంతంగా బయటపడిన సందర్భంలో ఆయనకు భారత్ మద్దతును శ్రీ శ్రీమతి గాంధి అందజేసినట్లు కూడ తెలుస్తున్నది.

యు. ఏ. ఆర్. ఉపరాష్ట్రపతి, విదేశాంగ మంత్రి అయిన మహ్మద్ అలీరియాద్‌కు కైరోలోని భారత రాయబారి శ్రీ బిహారీ సింగ్ యీ లేఖ నిన్న సాయంత్రం అందజేశారు.

తూర్పుబెంగాల్‌లో పరిస్థితులనట్లు మిత్రదేశాల మద్దతును పొందటానికి భారత్‌చేస్తున్న కృషిలో భాగంగా భారత రాయబారి నిన్న యు. ఏ. ఆర్. విదేశాంగ మంత్రితో 40 నిముషాలసేపు చర్చలు జరిపారు.

కలకత్తా సంఘటనలు

5 గురి మృతి : 12 మందికి గాయాలు

కలకత్తా, మే 23: గత 24 గంటలలో, ఇచ్చాపూరు (24—పరగణాలు) లోను, నగరంలోను జరిగిన పోలీసు కాల్పులు, దవర్జన్య సంఘటనలు ఫలితంగా కనీసం 5 గురు మరణించారు, కొందరు పోలీసు సిబ్బందితో సహా, మరో 12 మంది గాయపడ్డారు.

ఉత్తర కలకత్తాలోని కాశీపూరు ప్రాంతంలో పున్న అతివాదులు జరిపిన బాంబు దాడిని తిప్పికొట్టుటకు పోలీసులు 13 రౌండ్లు కాల్పులు జరిపారు. కాల్పుల వలన ఒక వ్యక్తి మృతి చెందారు.

ఇక్కడకు 26 కిలో మీటరుల దూరంలోని నవసారా పోలీసు స్టేషను అజ్మాయిషీ క్రిందవుండే ఇచ్చాపూర్‌లో దవర్జన్య సంఘటనకు దిగిన గుంపును అదుపు చేయటానికి పోలీసులు నిన్న రెండు రౌండ్లు కాల్పులు జరుపగా, ఒక వ్యక్తి మృతి చెందినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తున్నది.

తమతోటి కార్మికుడు అపహరించబడినట్లు ఆరోపిస్తూ అందుకు కోపోద్రిక్తులైన రక్షణ ఉద్యోగి, ఫ్యాక్టరీ పనివారు, పోలీసు స్టేషనును ముట్టడించి, పోలీసువారి కుటుంబాలు వుండే క్వార్టర్స్ పై దాడి చేయటంతో వారిని లాఠీఛార్జీచేసి తరిమి కొట్టటం జరిగింది. ఆ తరువాత మళ్ళీవారంతా ఇచ్చాపూరు ఫ్యాక్టరీ గేటువద్ద గుమికూడి ఫ్యాక్టరీ ద్వారానికి అడ్డంగా నిలిచారు. అక్కడి సదరా దుకాణాలకు కూడా అడ్డంగా నిలిచారు. అక్కడి కొన్ని దుకాణాలను, హోటళ్ళను ధ్వంసం చేశారు.

పోలీసు బృందం రాగానే వారిపై గుంపులు రాళ్ళు రువ్వటం సాగించారు. పోలీసులపై దుండగులు బాంబులతోను తదితర ఆయుధాలతోను దాడి జరిపారు. ఒక ఆఫీసరుతో సహా నల్గురు పోలీసులు గాయపడ్డారు. పోలీసులు 7 గురిని అరెస్టు చేశారు.

మూర్షిదాబాద్ ప్రాంతంలో వడ్డీ వ్యాపారస్థుని హత్య

బెర్హంపూరు (ముర్షిదాబాద్) మే 23: కంతీ పోలీసుస్టేషన్ అజ్మాయిషీ క్రిందిమరూరా గ్రామంలో గురువారం నాడు పాయంత్రం పశుపతిమండల్ అనే ఒక వడ్డీ వ్యాపారస్థుని పక్షులైట్లుగా భావించబడుతున్నకొందరుయువకులు కత్తితో పొడిచి చంపారని ఇక్కడి పోలీసు వర్గాలవారిద్వారా తెలుస్తున్నది.

శుక్రవారం నాడు, ఇక్కడకు దగ్గరలోని సైదాబాద్‌లో హాయర్ సెకండరీస్కూలు నుక్తిరావు విద్యాపీఠంలోని కుర్చీలు మొదలైన కొయ్య సామానులను కొందరు దుండగులు ముక్కలు ముక్కలు చేసి ధ్వంసం చేశారని కూడా పై వర్గాలవారు తెలియచేశారు.

సహకారోద్యమ ఫలితాలు పేదవర్గాలకు అందేట్టు చేయాలి

—శ్రీ చవాన్, శ్రీ నాయక్‌ల హితవు

బొంబాయి, మే 23: నిర్లక్ష్యం చేయబడిన, పేదవర్గాల ప్రజలు సహకారోద్యమంలో భాగస్వాములు అయ్యేటట్లు చేయాలనీ, బలహీనవర్గాలవారికి దేశ అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు అసుభవంలోకి వచ్చేట్టు చూడటం ఆవశ్యకమనీ, కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, నేడిక్కడ ఉద్ఘాటించారు.

దేశ ఆర్థిక అభివృద్ధి అనుభవం దాదాపు ఏమీ అందని పెద్ద వర్గం మన సమాజంలో ఉన్నదనీ గుర్తుంచుకోవాలని శ్రీ చవాన్ అన్నారు.

సహకారోద్యమ భవిష్యత్తు అభివృద్ధి ఈ వర్గాన్ని కలుపుకొనటం ద్వారా జరుగవలసి ఉంటుందని ఆయన అన్నారు.

సహకార చక్కెర కర్మాగారాలు అట్లా ఉంచి, పేద వర్గాలకు చెందిన సహకార కార్మికులకు, సహకారోద్యమం ద్వారా ఇతోధిక ప్రయోజనాలు అందేటట్లు కృషిచేయటం అవశ్యకం అని శ్రీ నాయక్ అన్నారు.

మహారాష్ట్రలోని సహకారోద్యమపు అవార్డు సంఘం అయిన మహారాష్ట్ర రాజ్య సహకారి సంఘపు స్వర్ణోత్సవములను ప్రారంభిస్తూ శ్రీ చవాన్ ప్రసంగించారు.

సభకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్ అధ్యక్షత వహించారు.

సహకారోద్యమ ప్రాథమిక సమగ్రతలను పునః పరిశీలించవలసిన సమయం వచ్చిందని శ్రీ చవాన్ అన్నారు.

ఉద్యమం వర్గతత్వంతో కూడినది కాదు, అన్ని వర్గాలను, సంబంధించినది కావాలి, సహకారోద్యమం, జాతీయ, ప్రజాస్వామికమైన ఉద్యమం కావాలి అని శ్రీ చవాన్ అన్నారు.

ప్రతి సహకార సంఘానికీ ప్రజాస్వామ్య బద్ధమైన నిబంధనావళి, ఉండటం, ప్రజాస్వామిక పద్ధతిని అవలంబించటం సరిపోదు. ప్రజల ఆశయాలను ఆకాంక్షలను ఈ ఉద్యమం ప్రతిబింబించినప్పుడే ఉద్యమం సార్థకం

(మిగతా 3 వ పేజీలో)

ముఖ్యమంత్రి, ఉద్యోగులమధ్య చర్చలకు రంగం సిద్ధం

హైదరాబాద్‌లో నేటి ఉదయం 10 గంటలకు సంప్రతింపులు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మే 23:

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి మధ్య రేపు ఆనంద నిలయంలో చర్చలకు రంగం సిద్ధమయింది.

చర్చలు రేపు ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయి. రాయబారం జరపటానికి సంయుక్త కార్యాచరణ మండలి, సంయుక్త ఉద్యోగుల మండలికి చెందిన సారథ్య సంఘాలు ఆహ్వానించినవి.

ఆంధ్రప్రదేశ్ ఎన్.జి.వో.ల సంఘం తరపున, కె.సి.ఎ. కన్వీనరు శ్రీ ఐ. బి.రామకృష్ణరావు, సారథ్యసంఘంలోని మరో 5 గురుసభ్యులు, తెలంగాణా ఎన్. జి. వో.ల సంఘం తరపున శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ ఎ. రామకృష్ణారెడ్డి, ఇంజనీర్ సంఘం, ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులుపాల్గొంటారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ ప్రతినిధులు కూడా సంప్రతింపులకు హాజరు అవుతారు.

ఉద్యోగుల నిరవధికసమ్మె గత ఏప్రిల్ 12న ప్రారంభమయి నేటికి 42 రోజులుగా సాగుతున్నది.

కేంద్ర ఉద్యోగులతో సమానంగా, ఆర్థిక సహాయం, డి.ఎ., పి.ఎ. ఇవ్వాలని ఉద్యోగులు కోరుతున్నారు.

తెలంగాణా ఎన్. జి. వో.లు, ముల్కీ నిబంధనలు అమలుపరచాలని కూడా ఒత్తిడిగా కోరుతున్నారు.

రేపు సాయంకాలం 6 గంటలకు ఎన్. జి. ఓ. హాలులో జరిగే సమావేశంలో శ్రీ రామకృష్ణారావు యితర ఉద్యోగ నాయకులు సంప్రతింపులు జరుపుతారు.

—:o:—

బొంబాయి, మే 23: మన దేశంలోని వాణిజ్య బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రు. 6000 కోట్లు దాటాయి.

నోటీసు

కాకినాడ తాలూకా పోలీసుస్టేషను పరిధిలో కాపురస్థులు ఉంగరాల సుబ్బారావు తండ్రి పేరు పట్టి 7—1—1971 తేదీని క్రియదస్త్రీవేజు పొందియున్నారు. సదరు క్రియాస్త్రీపై ఎవ్వరికైనా కాపురస్థులు మాకినీడి అప్పారావుగారి పేర సదరు ఉంగరాల సుబ్బారావుగారు తే. 22—10—1964 తేదీని వ్రాయించి యిచ్చి యూనాం రిజిస్ట్రేషన్ ఆఫీసులో నెం 1710 గా రిజిస్టరీ చేయించి యిచ్చిన తఖీదా పత్రం తాలూకు వారసులు సదరు క్రియ ప్రతి పక్షంగా ఉండి తీర్మానం చేయవలసి యున్నది. సదరు మాకినీడి అప్పారావుగారు సదరు స్థిరాస్తి సంబంధం సరిజిస్టర్ వగైరా వివిధ యాంయిదనిస్తి అందచేయ్య దాని పత్రికలు పోతులూర్చి అప్పారావుగారికి యిచ్చి వేయుచున్నారు. కావున ఇందు విషయమై ఎవరికైనా అభ్యంతరము ఉన్నచో యీ తేదినుండి ఎవరు యీ తేదీ అయినాయక వారం రోజులలో వ్రాతమూలకంగా తెలియజేయవలెను. లేనిచో సదరు సదరు తనకా మిత్రం సదరు మాకినీడి అప్పారావుగారికి యిచ్చి వేయుచున్నను.

కాకినాడ. 24—5—71. } (సం.) జొన్నాడ సత్యనారాయణమూర్తి,

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 4/71 తేది 10.5.71

ఈ క్రింద తెలిపిన పనులకు 9—6—1971 సా 3 గంటల వరకు పత్రికలేజి పెట్టెలో పేలుపేసిన టెండర్లును ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరింపబడును.

క్రమ నెం.	స్టేషన్	పని వివరము	సుమారు విలువ	చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు	మొత్తం
			రు	రు	రు	రు
1.	విజయవాడ	1. ఆర్.బి. టైపు i (ఎస్.ఎస్) క్వార్టరులు 2 యూనిట్లు నిర్మాణము. 2. ఆర్.బి టైపు ii (ఎస్ ఎస్) క్వార్టరులు 3 యూనిట్లు నిర్మాణము.	43800	219	876	1085
2.	తిరుపతి	1. ఆర్ బి టైపు i (ఎస్ ఎస్) క్వార్టర్లు 2 యూనిట్లు నిర్మాణము— 2. ఆర్.బి టైపు ii (ఎస్ ఎస్) క్వార్టరులు 3 యూనిట్లు నిర్మాణము—	43100	216	862	1078
3.	పెద్దపల్లి	1. ఆర్.బి. టైపు i (ఎస్ ఎస్) క్వార్టరులు 14 యూనిట్లు నిర్మాణము— 2. ఆర్.బి టైపు ii (ఎస్ ఎస్) క్వార్టరులు 3 యూనిట్లు నిర్మాణము—	109940	550	2198	2748

నిర్ణీత టెండరుఫారములను 26—5—71 తేదీకి తరువాత పెట్టు ఒకటికి రు.2 వంతున రోజుకు మాత్రమే చెల్లించి 8—6—71 సా. 1 గంటవరకును మరియు రు. 4 లు చెల్లించి 1—6—71 తేదివరకు పోస్టు ద్వారాను ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయము నుండి పొందవచ్చును.

డివిజనల్ ఇంజినీర్,
(డబ్లింగ్) iii, కాజీపేట.

Sub 89 / 71—72

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు మరియు భవనములు)

టెలిగ్రాం : 'సూపర్వేసు' టెలిఫోను నెం. 20326

చిట్ టెండరు నోటీసు నెం. 8/71-72 తేది 20.5.71

సీలుచేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై, గుంటూరు రహదారులు, భవనములశాఖ, జాతీయ రహదారి వర్కులు సూపరింటెండెంట్ యిరువారి చిట్ యీ దిగువ తదదారినిచ్చిన పనులకు వాటికెదురుగా సూచించిన పనులకు, వాటి కెదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు కాంట్రాక్టర్ల నుండి తేది : 30—6—71 మధ్యాహ్నము 3 గంటల వరకు (I.S.T.) గుంటూరులోని వారి ఆఫీసు వద్ద తీసుకొనబడును.

టెండరు నెమ్యాలు కోరువారు తాము, సివిలు పనులకు వరియగు క్లాసులో అర్హత్కాంట్రాక్టరుగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కాంపెనీ కాంట్రాక్టర్లు వారి యొక్క పనితనము ఇదే దిగువ పనులలో అనుభవమును ధృవపరచుచు సూపరింటెండింగ్ ఇంజనీరువారికి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

క్ర. నెం.	పని పేరు	పనిపేరు తెలియజేయుతూ ఇచ్చిన నెంబరు	టెండరు నెమ్యాలు వరియు అమ్మకపు వస్తువులో నెంబరు	ధరావతు సొమ్ము	పనిపూర్తి చేయుకాలం	టెండరు పెట్టుటకు అర్హత కలిగిన కాంట్రాక్టరు తరగతి
1.	2.	3.	4.	5.	6.	7.
1.	మద్రాసు కలకత్తా జాతీయ రహదారికి.మీ.119.80నుండి 127.53(మైలు 76/0నుండి 80/0) గల రహదారివిశాలముచేయుట బలపరచుట (Hot mix Process) ఒకగోలు	103	25500	రు.	18 నెలలు	టెండరు తరగతి మరియు పై తరగతులు
2.	మద్రాసు — కలకత్తా జాతీయ రహదారి కి.మీ.129.64నుండి 137.22 (మైలు 81/0 నుండి 86/0) గల రహదారివిశాలముచేయుట బలపరచుట (Hot mix Process) ఒకగోలు	103	32100		18 నెలలు	టెండరు తరగతి మరియు పై తరగతులు

టెండరు నెమ్యాలు కోరుకు సూపరింటెండింగ్ ఇంజనీరు (రహదారులు, భవనములు) జాతీయ రహదారి వర్కులు, గుంటూరు—4 వారికి 10—6—71 తేదీ సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులతో టెండరు నెమ్యాలు ఒకేసారి వాల్వ కాలమునకు మాచించిన విధముగ అయినా పనులకు సంబంధించిన మూడు కాలములో సూచించిన స్థిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు, భవనములు) జాతీయ రహదారి డివిజను వారి ఖాతాకు (ii other remittances పద్దుకు జమచేసి చలానామాత్రము జత చేయవలెను. టెండరు నెమ్యాలు ఒకేసారి ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు నెమ్యాలు నేది 17—6—71 నుండి 23—6—71 వరకు పై సదరు తెలిపిన సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయములో ఆఫీసు పని వేళలు కాలములో పొందవలెను. పోస్టు ద్వారా నెమ్యాలు పంపబడదు.

(సం.) టి. శ్రీనివాసమొదలి,
జాతీయ రహదారి వర్కులు,
రహదారులు, భవనములు,
గుంటూరు—4.

ఆంధ్రా యూనివర్శిటీ

ప్రకటన

యూనివర్శిటీ కాలంలోనందు ఒక రకమైన శీఘ్ర కంటి అబ్బు ప్రమాణంగా ఉన్నందున 1971 మే—జూన్ మాసములలో నిర్వహించవలసియున్న ఈ యూనివర్శిటీ ప్రాథమికపరీక్షలను వాయిదా వేసి, ఈ క్రింద తెలియపరచిన తేదీలలో అయా పరీక్షలు నిర్వహించబడును :—

ఎం.ఏ. (ప్రీవియస్) ఎం. ఎస్. సి. (ప్రీవియస్) ఎం.కామ్ (ప్రీవియస్) పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా ఎగ్జామినేషన్ ఇన్ కోఆపరేషన్ అండ్ కూరల్ స్టడీస్ బాచిలర్ ఆఫ్ లైబ్రరీ సైన్సు	24 జూన్ 1971
బి. పార్ట్ (i, iii&iv సంవత్సరములు)	17 జూన్ 1971
బి. పార్ట్ (ii సంవత్సరం మాత్రం)	25 జూన్ 1971
ఎం. ఎస్ సి. (టెక్) అప్లయిడ్ ఫిజిక్స్, అప్లయిడ్ జియాలజి మెటీరియాలజి, ఫోటోగ్రఫీ (మొదటిసంవత్సరం)	29 జూన్ 1971
—డిటో— (రెండవ సంవత్సరం)	24 జూన్ 1971
లా ఎగ్జామినేషన్స్	1 జూలై 1971
ఎం. బి. ఏ.	7 జూన్ 1971
ఎం. ఎస్ సి. (టెక్) జియోఫిజిక్స్ మొదటిసంవత్సరం (ఎస్. ఆర్. జీ. ఎం. ఆర్)	29 జూన్ 1971
ఎం. ఎస్ సి. (టెక్), జియోఫిజిక్స్, రెండవ సంవత్సరం	1 జూలై 1971
ఎం. పార్ట్ (ప్రీవియస్ అండ్ ఫైనల్) పరీక్షల సమయాలు తేదీలు తరువాత తెలియజేయబడును.	

ఈ పరీక్షలకు హాజరగుటకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరు తమ పరీక్షా కేంద్రములకు, పరీక్షల ప్రారంభమునకు మూడు రోజుల ముందుగా వెళ్లి తమ బదెంటిఫికేషన్ సర్టిఫికేట్ సరియైనదా చూపించి, సదరు కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్లనుండి వ్యయముగా తమ హాల్ టిక్కెట్లను తీసుకోవలెను.

(సై అర్థము)

హైదరాబాదు తేది.18—5—1971 } (సం.) పి హెచ్. శ్రీరామమూర్తి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు మరియు భవనములు)

చిట్ టెండరు నోటీసు నెం. 7/71-72 తేదీ. 11.5.77

టెలిగ్రాం: సూపర్‌వేస్ టెలిఫోను: 20326

సీలుచేసిన టెండర్లు, లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదారులు భవనముల శాఖ, నేషనల్ హైవేస్ సర్కిల్, సూపరింటెండింగ్, ఇంజనీరువారిచే ఈ క్రింద సదదారినిచ్చిన పనులకు, ఎదురుగా సూచించిన ప్రకారము, రిజిస్టరు అయిన కంట్రాక్టర్లనుండి 9—7—1971 తేది మధ్యాహ్నము 3 గంటలకు (I.S.T.) గుంటూరులో వారి కార్యాలయమునద్ద తీసుకొనబడును. టెండరులు అదే రోజు మధ్యాహ్నము 3—30 గంటలకు తెరువబడును—

టెండరు నెమ్యాలు కోరువారు తాము సివిల్ పనులకు వరియగు క్లాసులోగల కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టర్లు, వారియొక్క పనితనము, మరియు ఈ దిగువ పనులలో అనుభవమును ధృవపరచుచు సూపరింటెండింగ్ ఇంజనీరువారికి సంతృప్తికరమైన దాఖలా టెండరు నెమ్యాలు, దరఖాస్తులతోబాటు జతపరచవలెను.

క్ర. నెం.	పని పేరు	టెండరు ఖరీదుఅమ్మకపువస్తువుతో నెం	ధరావతు సొమ్ము	పనిపూర్తి చేయు టకు అర్హత కలిగిన కాంట్రాక్టరు తరగతి
1.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణము. నెం. 1 స్టేటులో—డి టైపు క్వార్టర్లు 20 క్వార్టర్లు—ఒంగోలు	51—50	5580	12నెలలు 3వ తరగతి
2.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణము. డి టైపు—32 క్వార్టర్లు— నెం. ii స్టేటులో ఒంగోలు.	51—50	8900	15నెలలు 3వ తరగతి
3.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణము ఒంగోలు— డి టైపు క్వార్టర్లు—32క్వార్టర్లు నెం. iii స్టేటులో	51—50	8900	15నెలలు 3వ తరగతి
4.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణం ఒంగోలు డి టైపు— 48 క్వార్టర్లు నెం. iv స్టేటులో	51—50	13400	21నెలలు 2వ తరగతి
5.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణం ఒంగోలు డి టైపు— 40 క్వార్టర్లు— నెం. v స్టేటులో	51—50	11150	18నెలలు 3వ తరగతి
6.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణం ఒంగోలు డి టైపు 48 క్వార్టర్లు నెం. vi స్టేటులో	51—50	17840	24నెలలు 2వ తరగతి
7.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణముఒంగోలు డి టైపు— 28 క్వార్టర్లు నెం. vii స్టేటులో	51—50	7800	12నెలలు 3వ తరగతి
8.	పోలీసు కానిస్టేబుల్స్ క్వార్టర్ల నిర్మాణం. ఒంగోలు— డి టైపు 32 క్వార్టర్లు నెం. viii స్టేటులో	51—50	8900	15నెలలు 3వ తరగతి

టెండరు నెమ్యాలు కోరుకు సూపరింటెండెంట్ ఇంజనీరు రహదారులు, భవనములు, నేషనల్ హైవేస్ సర్కిల్, గుంటూరు—4 వారికి 18—6—1971 సాయంత్రము 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులతో టెండరు నెమ్యాలు ఒకేసారి వాల్వ కాలములో మాచించిన విధముగ అయినా పనులకు సంబంధించిన మూడు కాలములో సూచించిన స్థిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు, భవనములు) జాతీయ రహదారి డివిజను వారి ఖాతాకు (ii other remittances పద్దుకు జమచేసి చలానామాత్రము జత చేయవలెను. టెండరు నెమ్యాలు ఒకేసారి ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు నెమ్యాలు 25—6—71 నుండి 30—6—71 వరకు పై సదరు తెలిపిన సూపరింటెండింగ్ ఇంజనీరువారి వారి కార్యాలయములో, ఆఫీసు పనివేళలు వేళలో పొందవలెను. పోస్టు ద్వారా నెమ్యాలు పంపబడవు.

(సం) టి. శ్రీనివాస మొదలి,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. (రహదార్లు, భవనములు)
నేషనల్ హైవేస్ సర్కిల్, గుంటూరు—4.

ఏధాని శ్రీమతి గాంధి ఈనెల 17 న పిల్చార్‌లోను, అగర్తలాలోను వున్న బాంగ్లాదేశ్ శరణార్థుల క్యాంపులు సందర్శించారు తెలుసుకున్నారు.

ఉద్యోగులు - ఉద్యోగాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 23 : విజయవాడ హెడ్‌క్వార్టర్స్ కమాండెంట్ శ్రీ కె. ఎస్. రామారావును బదిలీచేసి హైదరాబాద్ నగర హోంగార్డ్ కమాండెంట్‌గా నియమించారు. ఆ స్థానంలో ఉన్న శ్రీ ప్రతాప్ సింగ్‌ను, బదిలీ చేసి, నిజామాబాద్ కమాండెంట్‌గా నియమించారు. శ్రీ సర్దార్ దేవీసింగ్ సెలవులో ఉన్నారు. పాక్షికంగా మార్పుచేయబడిన ఉత్తర్వులను జారీచేసి సెలవు అనంతరం శ్రీ సర్దార్ దేవ్‌సింగ్, తెలంగాణా హెడ్‌క్వార్టర్స్ కమాండెంట్‌గా నియమించబడ్డారు.

ఖమ్మం కలెక్టరు పర్సనల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శ్రీ మహీధర్‌రెడ్డి గ్రామీణ పశుసంరక్షణాధికారి స్పెషల్ ఆఫీసర్‌గా, మహబూబ్‌నగర్‌లో నియమించబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పర్సనల్ అసిస్టెంట్ శ్రీ కె. వి. హేందత్ ఆదారితి మే 10వ తేదీ నుంచి 33 రోజులు సెలవు మంజూరయింది.

కర్నూలులోని స్పెషల్ పోలీస్ రెండవ బెటాలియన్ అసిస్టెంట్ శ్రీ డి. జి. పాల్‌కు అయిన రిలీఫ్ అయిన తేదీ నుంచి 60 రోజులు సెలవు మంజూరుచేయబడింది. పస్య రక్షణ స్పెషలిస్ట్ శ్రీ వై. విశ్వనాథం రిలీఫ్ అయిన తేదీ నుంచి 20 రోజుల సెలవుపై వెళ్లుటకు అనుమతించారు.

పి. డబ్ల్యు.డి.(ఆర్.అండ్ బి) ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ కె.ఆనందరావు సెలవుమంజూరుచేయ్యవలంటగా పరంగట్టులో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా నియమించారు.

రాజమండ్రి హెడ్‌క్వార్టర్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ బి. ఉమామహేశ్వర రావును బదిలీచేసి క్రైమ్(బ్రాంచిని (సి.ఐ.డి) డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు. ఆ పదవిలో ఉన్న శ్రీ జామిన్‌అలీ పదవి విరమణ చేశారు.

క్రైమ్(బ్రాంచి సి. ఐ. డి. డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి. విష్ణువర్ధన్ బదిలీ చేసి ద్రోణాచలం పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమించారు. ఆ స్థానంలో వున్న శ్రీ పి. పీతాన్నను, గుంతకల్లు రైల్వే పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ ఇ. గోవిందరాజులును మదనపల్లిలో పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమించారు. శ్రీ డి. నేలు గోపాల్‌రెడ్డిని కడపలో శ్రీ నంజుండయ్యమధ్య జూలో స్థానంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు.

సెలవునుంచి వచ్చిన వెంటనే శ్రీ టి. సుదర్శనరెడ్డిని నీలూరు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ ఆర్. వి. కృష్ణారావును సెలవు మంజూరుఅయింది.

నక్సలైట్ స్పెషల్ డ్యూటీలోయున్న డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వై. అప్పలరాజును ఖమ్మంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ ఎస్. ఎస్. వి. దొరైను సెలవు మంజూరయింది.

శ్రీ పి. వి. వి. సత్యనారాయణను భువనగిరి నుంచి బదిలీచేసి రాజమండ్రిలో పోలీసు సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ ఎస్. వి. నరసింహులును బదిలీ చేశారు.

ఇందూరు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ బి. రామచంద్రారెడ్డిని బదిలీచేసి, శ్రీ ఎమ్. అబ్దుల్‌ఖాదర్ స్థానంలో నాగరకర్నూలులో డిప్యూటీసూపరింటెండెంటుగా నియమించారు.

శ్రీకాకుళం డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ జి. అబ్దుల్‌రహీమ్‌ను బదిలీచేసి, ఎల్లందులో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా నియమించారు. శ్రీ పి. పద్మారావును సెలవు మంజూరయింది.

ఇన్స్పెక్టరుగా ఉన్న శ్రీ ఎమ్. జి. ఎస్. అయ్యంగార్‌ను ప్రమోషనుపై తాత్కాలికంగా డిప్యూటీ సూపరింటెండెంటుగా నియమించారు.

హైదరాబాద్ సమాచారశాఖలో పౌర సంబంధ శాఖాధికారిగా ఉన్న శ్రీ ఆర్. విజయవర్మను మే 10వ తేదీ నుంచి 33 రోజులు సెలవు మంజూరయింది. శ్రీ ఆర్. విజయవర్మ సెలవులో ఉన్న సమయంలో ఆయన పదవి బాధ్యతలను శ్రీ ఎమ్. వెంకటరమణ నిర్వహిస్తారు.

సాంఘిక సంక్షేమం

శ్రీ వి. ఆర్. సామయాజులును, తూర్పు గోదావరి జిల్లా అదనపు సోషల్‌వెల్‌ఫేర్ ఆఫీసరుగా నియమించారు. ఆ స్థానంలోవున్న శ్రీ బి. ఎస్. రామచంద్రరావును బదిలీచేశారు.

శ్రీ వి. యాదగిరిరావును నెల్లూరులో అదనపు జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు. శ్రీ ఎస్. రామస్వామిని చిత్తూరులో అదనపు జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు. శ్రీ ఎమ్. ఎ. కరీమ్‌ను, కర్నూలులో అదనపు జిల్లా సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ ఎ. కృష్ణయ్యను బదిలీ చేశారు.

శ్రీ ఎమ్. ఎస్. రెడ్డిని కృష్ణాజిల్లా అదనపు సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ బి. సూర్యనారాయణను బదిలీ చేశారు.

శ్రీ కె.రామకృష్ణనుతూర్పుగోదావరిజిల్లాలో అదనపు సోషల్‌వెల్ఫేర్‌ఆఫీసరుగానియమించారు.

శ్రీ ఎస్. ఎ. షాహిని శ్రీకాకుళం నుంచి బదిలీచేసి అనంతపూర్ జిల్లా సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు. శ్రీ పి. గోవిందప్పను శ్రీకాకుళంలో శ్రీ షాహిస్థానంలో నియమించారు. శ్రీ ఎ. రామకోటయ్యను తూర్పుగోదావరిజిల్లానుంచి బదిలీచేసి, నెల్లూరులో జిల్లాసోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ పి. సూర్యనారాయణను తూర్పుగోదావరి జిల్లా సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ బి. సూర్యనారాయణను ఒంగోలుజిల్లా సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు. శ్రీ కె. సాలమన్‌ను గుంటూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ వి. కృష్ణయ్యను, కడపజిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ ఎమ్. నరసింహారావును విశాఖపట్నం నుంచి బదిలీచేసి ఒంగోలులో అదనపు జిల్లా సోషల్‌వెల్ఫేర్‌ఆఫీసరుగా నియమించారు. శ్రీజి. తమ్మప్పను నెల్లూరులో అదనపు జిల్లా సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

శ్రీ కె. లక్ష్మీనారాయణ స్వామిని, శ్రీకాకుళంలో అదనపు జిల్లా సోషల్‌వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు. ఆ పదవి నిర్వహిస్తున్న తహసీల్దార్ శ్రీ జి. అప్పారావును రెవిన్యూశాఖకు బదిలీచేశారు. శ్రీ బి. ఎస్. రామచంద్రరావును శ్రీ ఎమ్. నరసింహారావు స్థానంలో విశాఖపట్నం అదనపు జిల్లా సోషల్ వెల్ఫేర్ ఆఫీసరుగా నియమించారు.

—:o:—

జొన్నాడ వెంకట రమణమూర్తి వ్యక్తి

విజయవాడ, మే 23 : విజయవాడలో ప్రముఖ ఇంగ్లీషు మందుల వ్యాపారస్థులు, ఆంధ్రప్రదేశ్ చేంబర్ ఆఫ్ లోకల్ అసోసియేషన్ అధ్యక్షులుగాను, శ్రీ పద్మావతి విద్యాలయ స్థాపకులలో ఒకరు శ్రీ జొన్నాడ వెంకట రమణమూర్తి వ్యాధిగ్రస్తులై మరణించారు.

వారు ఈ పట్టణాలలో ఆనేక సాంఘిక, కార్మిక కార్యక్రమాలలో ప్రముఖ పాత్ర వహించారు.

వారికి భార్య, నలుగురు కుమారులు, 6 గురు కుమార్తెలు వున్నారు.

శ్రీ జొన్నాడ వి. రమణమూర్తి 25 సంవత్సరాలుగా వ్యాపార రంగంలో అతి ముఖ్య పాత్ర నిర్వహిస్తున్నారని జోహార్లు సమర్పిస్తూ కృష్ణా జిల్లా కెమిస్టులు, డ్రగ్గిస్టుల అసోసియేషన్ ఒక తీర్మానం చేసింది అని శ్రీ జె. కృష్ణమూర్తి పేర్కొన్నారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి!

రాఫిల్ టిక్కెట్లు

కొత్యానా లాట్రీ మొదటి బహుమతి రూ. 17,00,000. 1 టిక్కెట్టు రూ. 1/—పోస్టేజి లేదనము. 10టిక్కెట్లు అన్ని రకాలు, పోస్టేజితో రూ 11/—. అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు లభించును. అన్ని రాష్ట్రములగల 25 టిక్కెట్ల సెట్టు 13 రూ. 25/— పోస్టేజి ఉచితము. M.O. లేక డిమాండు డ్రాఫ్టు లేక I.P.O. తప్పక పంపవచ్చును. కనీసం 25 టిక్కెట్లు వి.పి.పి. ద్వారా పంపబడును. Pramila Agency. 4. Kuppu Muthu Mudali St. Triplicane, Madras-5.

ఏజెంట్లు కావలెను

బాల్బులు, పర్చింగులకు ఏజెంట్లు కావలెను. రు. 500 వరకు అడ్వాన్సు. జూనియర్లు అవసరం. సాంపిల్సు ఉచితము. వివరములకు Jindals (APTM Ludhiana-1.

కావలెను

సెంట్ జేవియర్స్ హైస్కూలు, ముట్టూరు (పోస్టు) వద్దా, చేబ్రోలు, గుంటూరుజిల్లా యందు పనిచేయుటకు ఈ క్రింది అర్హతలు గల 55 సం. లకు మించని పురుషులనుండి వ్రతిపాదనలు అయిన 15 రోజులలోగా పూర్తి వివరములతో దరఖాస్తులు కోరబడు చున్నవి. గుంటూరు డి. ఇ. ఓ. గారికి ఒక కాపీని పంపవలెను.

1. లెక్కలు, సైన్సు—బి.ఇడి.భారీ1(MPC)
2. సైన్సు, ఇంగ్లీషుబి.ఇడి—భారీ1(CBZ)
3. తెలుగుపండితుడు— గ్రేడ్2 భారీ— 1 (బి. ఏ. తెలుగు లేక భాషాప్రవీణ మరియు టెయినింగ్‌పొంది ఉండవలెను.)

టి. పావయ్య. కరస్పాండెంట్,

శ్రీహరికోట రాకెట్ రేంజి

(ఆంధ్రప్రదేశ్)

ప్రకటన నెం. SHAR/R4

తేది : 18—5—71

నెల్లూరు జిల్లా, శ్రీహరికోట ద్వీపము, శ్రీహరికోట రాకెట్ రేంజి (SHAR) యందు పనిచేయుటకై యీ క్రింది ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుతున్నవి.

21. అసిస్టెంటు స్టోర్సు ఆఫీసరు (గ్రేడు రు. 350—575)

గొప్ప ప్రభుత్వ / పారిశ్రామిక ఆర్గనైజేషన్‌నందు స్టోర్సు డిపార్ట్‌మెంటులో సూపర్‌వైజరీ హోదాలో కనీసము 6 యేండ్ల అనుభవము గలిగిన పట్టభద్రులు. మెటీరియల్ మేనేజిమెంటు, స్టోర్స్ అకౌంట్సును మెయింటైనెన్స్ చేయుట వగైరాలయందును ఇష్టమైన, స్కైలులు, రైలు, విమానము మరియు రోడ్ క్లియరెన్సు పనులందు అనుభవము. స్వతంత్రముగా గొప్ప స్టోర్సు సెక్షన్ నిర్వహించుటకు తగిన సామర్థ్యము.

22. టెక్నికల్ అసిస్టెంటు (ఫొటోగ్రఫీ)

(గ్రేడు రు. 250—475.)

సినిమాటోగ్రఫీలో డిప్లొమా మరియు కనీసము 3 యేండ్ల సినిమా షూటింగ్ మరియు స్టూడియోలోగాని లేక సైంటిఫిక్ ఇన్‌స్టిట్యూషన్‌నందు గాని అనుభవము. 16 ఎం.మి. కెమెరా మరియు అందుకు సంబంధించిన ఉపకరణములతో పని చేయగలుగుట మరియు వాని మెయింటినెన్సు పనులందు అనుభవము.

23. టెక్నికల్ అసిస్టెంటు (మెటాలర్జికల్)

(గ్రేడు రు. 250—475/210—425.)

ఎలెక్ట్రానిక్స్ లేక అందుకు సమానమైన దానియందు డిప్లొమా, మరియు ఎలెక్ట్రానిక్స్ ఎక్విప్‌మెంట్సుకు మరియు పత్రములకు సంబంధించిన పనులందు ఒక యేడాది అనుభవము. 12 యేండ్లకు పైబడిన అనుభవముగల మాజీ—సర్వీస్ మెన్‌కూడా ఈ ఉద్యోగమునకు ఆలోచించబడెదరు.

24. టెక్నికల్ అసిస్టెంటు

(గ్రేడు రు. 250—475/210—425)

ఎలెక్ట్రానిక్స్/రేడియో ఇంజనీరింగ్‌నందు 3 యేండ్ల డిప్లొమా మరియు ఎలెక్ట్రానిక్స్‌నందు ఒక యేడాది అనుభవము లేక రేడియో ఇంజనీరింగ్‌నందు రెండు యేండ్ల డిప్లొమా మరియు ఎలెక్ట్రానిక్స్ ఇండస్ట్రీయందు కనీసము 2 యేండ్ల అనుభవము.

25. కాంప్లోమీటర్ అసిస్టెంటు

(గ్రేడు రు. 210—425.)

బి. ఎస్సి. (ఫిజిక్స్ / మేథమేటిక్స్ / స్టాటిస్టిక్స్) మరియు 4 యేండ్ల అనుభవము లేక ఎం. ఎస్సి. (ఫిజిక్స్ / మేథమేటిక్స్ / స్టాటిస్టిక్స్) మరియు డేటా తగ్గించుట మరియు కంప్యూటర్ కార్యక్రమ నిర్వహణయందు ఒక యేడాది అనుభవము.

26. అసిస్టెంటు అకౌంటెంటు

(గ్రేడు రు. 210—425)

బికామ్. మరియు ఇంటర్ హోదాలో సైన్సెస్ / గణితమెంటు డిపార్ట్‌మెంటు / కమర్షియల్ ఆర్ట్స్ సైతమ్ అకౌంట్స్/ఆడిట్ డిపార్ట్‌మెంటునందు 7 యేండ్ల అనుభవం

జనరల్ ఇన్‌ఫర్మేషన్

జీతము నాకుండా, కలుపుబత్తెములు, కరువుభత్యము, ఇంటిరియం రిలీఫ్, మరియు యితర సామాన్య లాభములు కూడా లభ్యమవుతుంది.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు,వారు రైల్వే క్యాషెక్యాష్ రాయితీ చూపినయెడల, వారి ఇష్టానుసారంగా ఇంటర్వ్యూ స్థలముకు దగ్గరి మార్గమునుండి రానుపోను మూడవ తరగతి రైలు చార్జీలు యివ్వబడును.

పనులలోపై ఆధారపడి పై ఇంటర్వ్యూలు సూపరింటెండెంటు లేక మద్రాస్/అనుకూలం ప్రదేశంనందు జరుపబడును.

పై ఉద్యోగముల కన్నింటికి వయోపరిమితి సుమారు 30 యేండ్లు.

విద్యుత్‌కొనబడిన అభ్యర్థులు కోరబడినయెడల, ఇండియాలో ఎచ్చోటనైనా, ఇతర యూనిట్లు యందు పని చేయుటకు సిద్ధముగా వుండవలెను.

సలహాలు

ఈ క్రింది సమానా ప్రకారము సాధారణ కాగితము మీద స్వీకరించిన దరఖాస్తులతో "ఫీజుకో రిసర్చ్ తేలరేటరీ— ఎస్ హెచ్ పి ఆర్" పేరుమీద పొందిన రు. 2/— విలువగల పోస్టల్ ఆర్డరు జతపర్చి పంపవలెను. ఈ పోస్టల్ ఆర్డరు ఐ ఎస్ ఆర్ వో, తిరువనంతపురం—22 యందు చెల్లించబడునట్లుగా తీసివేయవలెను. ఇతర రకములైన చెల్లింపులు అంగీకరింపబడవు. దరఖాస్తు ఫీజు తిరుగు జమరాదు.

సమానా దరఖాస్తు : (ఎ) దరఖాస్తు చేసిన ఉద్యోగము యొక్క పేరు, కేటగిరీ, (బి) అభ్యర్థి పేరు మరియు పూర్తి చిరునామా (సి) పుట్టిన తేదీ మరియు స్థలము, (డి) విద్యార్హతలు, (ఇ) అనుభవము (ఎఫ్) ప్రస్తుతపు వృత్తి, (గ్రేడు, తీయు మన్న జీతము, (జి) మాట్లాడగల భాషలు, (హెచ్) ఇంతకుముందు ఐ ఎస్ ఆర్ వో

వాగిరెడ్డి కుట్రతేను :

'గురువెళ్లి' సర్పంచ్ హత్య

సాక్షుల ధృవీకరణ

ముద్దాయిల పేర్లు నిరాకరించిన సాక్షులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22 : వరంగల్ జిల్లా గురువెల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ ఆకుతోట ముత్యాలు రెండేళ్ళ క్రితము వైశాఖ మాసంలో ఒకరోజు తెల్లవారుజామున 15 మంది వ్యక్తులు, ఇంటి తలుపు విరగకొట్టి ఉరి పాలేరులతోడి తీసుకు వెళ్లి, అక్కడ కత్తితో పొడిచి చంపి వేశారని, ఘాల వాగిరెడ్డి తదితరులపై కుట్రచేసి విరోధిస్తున్న అభిమాని సాక్షి న్యాయమూర్తి శ్రీ కె. వెంకట రమణ ముందు న్యాయ స్థానముతో ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ ఆకుతోట వెంకయ్య సాక్ష్యము చెప్పారు.

సాక్షిని ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ భీమేశ్వరరెడ్డి పరీక్ష చేశారు. సాక్షి తన సాక్ష్యము కొనసాగిస్తూ మల్లయ్య తన తండ్రుడని, దాడి జరిగిన రాత్రి మల్లయ్య ఇంటి ఇదుట ఆయుధాలతో నిద్రిస్తున్నట్లు తాను ఇంటివెనుక తన ఇంటికి తన తమ్ముడు (మల్లయ్య) ఇంటికి మధ్య భాగం దాసరి జిల్లా ప్రదేశంలో నిద్రిస్తున్నట్లు సాక్షి చెప్పారు. తెల్లవారు జామున పదిమంది పదిహేను మంది వ్యక్తులు తన సోదరుని లేపి తలుపు తెరుచుకు కట్టివేసి అతనిని తన దగ్గరకు తీసుకువచ్చారని, తనను కూడా తరువాత చేతులు కట్టివేసి ఇంటి తాళపు చెవులు ఇమ్మనమన్నారని, వారు ఇంటి తలుపులు తెరచి ఇంటిలోని ఎడ్లపులు అప్పి దోచుకున్నారని చెప్పారు. ఆ సమయంలో అక్కడ తన భార్య, తనతల్లి, తన చెల్లెలు కూడ నిద్రిస్తున్నట్లు తాళపుచెవులు తన తల్లి వారికి ఇచ్చినట్లు సాక్షి చెప్పారు. వారు దోపిడీ సమయములో పంచి తులాల వెండి, 50 తులాల బంగారము, రు. 1500లు నగదు, సు. 15 వేల విలువగల బట్టలు, తుపాకి, స్టీలు సామానులు వున్నాయని సాక్షి వివరించారు.

వ్యక్తులు తన సోదరుడు శ్రీ మల్లయ్యను తమ వెంట తీసుకు వెడుతున్నపుడు గుమి (చేతులను కట్టతో నూలు) తాటతో, ఇతి, భార్య, ఆలోగా అక్కడ చేరిన అంతమంది గ్రామస్థులు వారి వెంట ఎలుకలు అయితే మల్లయ్యను వారు రెండుతుపాకులు గాలిలోకి పేల్చి ఆపుచేసి వారిని తమ్ముడు మల్లయ్య తల్లిదండ్రులు వారిని మరి సాక్షి

రాష్ట్ర వ్యాపితంగా ఎన్.జి.ఓ.ల ప్రదర్శనలు

(స్వకీయ విశేషము)

గుడివాడ, మే 23: గుడివాడ పట్టణంలో హర్తాల్ జరిగిన సందర్భంలో 18 సాయంత్రం ఎన్. జి. ఓ.లు, మునిసిపల్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వాలంటరీ సిబ్బంది పట్టణ వ్రధాన వీధులలో ఊరేగింపు జరిపి ఎన్. జి. ఓలు హాలు జంక్షన్‌లో జె. సి. ఇ. కన్వీనర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన సభ జరిపారు. ఎన్. ఎస్. పి. నాయకుడు శ్రీ తుమ్మలపాటి, పాత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. పెండు రంగనాయకులు, పట్టణ రేటు పేయర్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ టి. వి. రావు, కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అట్లూరి శేషాలసుబ్బయ్య, ఆర్. టి. సి. ఎంప్లాయిస్ యూనియనుకు చెందిన శ్రీ సి. సుబ్బారావు, జి. వి. రావులు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వ వైఖరిని విమర్శిస్తూ ప్రభుత్వం వెంటనే ఉద్యోగులతో సంప్రతింపులు జరిపి సమస్యను శీఘ్రంగా పరిష్కరించాలని కోరారు. ఎన్. జి. ఓ. ల కార్యదర్శి శ్రీ బి. హెచ్. ఉదయ భాస్కర్‌శర్మ వందన సమర్పణ గావించారు.

పట్టణంలో పాఠశుద్ధ్యం

పట్టణంలో గుడివాడ పౌరుల సర్వత్రక సంఘం ఆధ్వర్యాన సంఘసభ్యులు ప్రదేశ వీధులలో పాఠశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. (స్వ. వి.)

తెనాలి ఉద్యోగుల సమ్మె విరమణవార్త ఖండన

తెనాలి, మే 23: సమ్మెకాలంలో ఉద్యోగుల జీతాలు చెల్లించి, వారికి ఏరకమైన హానీ కలుగకుండా చూసినట్లయితే, సమ్మె విరమించుటకు సిద్ధంగా ఉన్నామని తెనాలి ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి తీర్మానించినట్లుగా, వెలువడిన వార్త అబద్ధమని తెనాలి జె. సి. ఎ. వారు ప్రకటించారు. నిన్న ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి అత్యవసర సమావేశం జరిపి పై ప్రకటన చేశారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగులను వెదర గొట్టడానికి కొన్ని అరాచకశక్తులు ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేయిస్తున్నారని, రాష్ట్రంలో సమ్మె చేస్తున్న ఉద్యోగులను ఇది తప్పు దోవ పట్టిస్తుందనివారు పేర్కొన్నారు.

సమ్మె చేస్తున్న ఉద్యోగుల కోర్కెలు నెరవేరేవరకు, పోరాటాన్ని ఉధృతం చేయవలసిందిగా రాష్ట్ర ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి ఆదేశానుసారం సమ్మె కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా సమ్మెలో పాల్గొన్న వారందరిని కోరుతూ తెనాలి జె. సి. ఎ. వారు విజ్ఞప్తి చేశారు.

సమస్యకు రాజకీయరూపం

ప్రభుత్వమే ఇచ్చిందని సమ్మెదారుల వివరణ

నెల్లూరు, మే 23: నెల్లూరుజిల్లా పరిషత్ అతిథి గృహంలో నిడిదవోలు మంత్రి శ్రీ అనగాని భగవంతరావును సమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లు దాదాపు రెండు వందలమంది కలుసుకున్నారు.

ప్రభుత్వం, ఎన్. జి. ఓ. లు భార్యాభర్తల వంటి వారన్న తమ ప్రవంగాన్ని వదిగా అవగాహన చేసుకోవడంకు మంత్రివిచారం వ్యక్తపరచారు. ఎ. పి. పి. సి. తీర్మానం విషయమై ఎన్. జి. ఓ. లు ప్రశ్నించగా మీరు రాజకీయ సమస్యగా పిలవ్వారని మంత్రి అన్నారు. ఎ. పి. పి. సి. తీర్మానం తరువాతనే రాజకీయ పైన రూపం వచ్చింది. ప్రభుత్వమే రాజకీయ పైన రూపం యిచ్చింది గాని తాము యిస్తే తదని ఎన్. జి. ఓ. లు చెప్పారు.

ముఖ్యమంత్రి దీనిని ప్రతిష్టా సమస్యగా భావిస్తున్నారని లేకపోతే ఎప్పుడో పరిష్కరించి ఉండేవారని మంత్రి అన్నారు. ఇది రాజకీయ సమస్య అయిందన్నారు.

తిరుపతి పోలీసు కాల్పుల విషయంలో మెజిస్టీరియల్ దర్యాప్తు జరుగుతున్నదని, నివేదిక వచ్చిన తరువాత అవసరమైతే న్యాయ విచారణకు ఉత్తర్వు చేయవచ్చునని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రితో విషయం వివరిస్తానని మంత్రి శ్రీ భగవంతరావు చెప్పారు. ఎన్. జి. ఓ. ల కోర్కెలు పరిష్కరించవలసిందిగా ముఖ్యమంత్రిని కోరుతానన్నారు.

ఎన్. జి. ఓ. ల న్యాయమైన కోర్కెల పరిష్కరించలేని మంత్రులు పైదొలగాలని సమ్మెదారులు నినాదాలు చేశారు. (స్వ.వి.)

ముఖ్యమంత్రికి ఇందుపల్లి పంచాయతీ మద్దతు

ఇందుపల్లి, మే 23: గత నెల రోజులు పైగా ప్రభుత్వోద్యోగులు చేస్తున్న సమ్మె విషయం, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అవలంబిస్తున్న వైఖరిని బలపరుస్తూ కృష్ణా జిల్లా ఇందుపల్లి గ్రామ పంచాయితీ వారు తీర్మానించారు.

ప్రభుత్వ కార్యాలయాలలో లావాదేవీల స్తంభన

నరసాపురం, మే 23: నెల రోజులు పైగా ప్రభుత్వోద్యోగులు చేస్తున్న సమ్మె కారణంగా ప్రభుత్వ కార్యాలయాలలో గల లావాదేవీలు స్తంభించినందున ప్రజలు కష్టనష్టాలకు లోనయారు.

పరిస్థితులు మరీ విషమించకుండా సామాన్య ప్రజల శ్రేయస్సు, జీవన సమస్యలు ప్రభుత్వం, ఉద్యోగులు కూడా దృష్టియుంచుకొని సమస్యల పరిష్కారానికి అంగీకరించి సమ్మెదారులు తమ సమ్మెను విరమించి, ప్రజల కష్టాలు తీర్చవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.

తేలప్రోలులో ఆటలపోటీలు

తేలప్రోలు, మే 23: తేలప్రోలు యువ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యమున గన్నవరం సమితి ప్రాంతమునకు ఈ నెల 26 నుంచి 28 వరకు వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుపబడును.

టీము సేరులను 20—5—71లోపున కమిటీ వారికి అందునట్లుగా పంపించాలి.

కృష్ణా జిల్లా కంచికచర్ల సమితిలోని పేరి ఇబ్రహీంపురం గ్రామ హరిజన కాలనీ సమీప గిలయం ప్రారంభోత్సవ సందర్భంలో చిత్రం. ప్రారంభకులు కేంద్ర మంత్రి డా. కె. ఎల్. రావు, కేంద్ర ఉపమంత్రి శ్రీ పెరిల్, కలక్టర్ శ్రీ శాస్త్రి ఉన్నారు.

రేఖలు

సామరస్యంతో సమస్యా పరిష్కారం

ఆర్యా,

ప్రస్తుతము జరుగుచున్న ఎన్. జి. ఓ. ల సమ్మె చాల హుందాగా, ప్రశాంతముగా ఉన్నది. 4గున్నరలక్షల ఎన్. జి. ఓ. లు, అంతకు రెట్టింపు ప్రజానీకము సమస్యను సత్వరము పరిష్కరించవలసినదని ప్రభుత్వమునకు కోరడం జరిగింది. ప్రభుత్వాధినేతలు తమ దైనందిన కార్యక్రమములను జరుపుకొనుచున్నారు. సమ్మెను గురించి వెలువడిన ప్రకటనలు, పెద్దవారికి కూడా ఆగ్రహయుత మగును, సమగ్ర ఆలోచన రహితముగను ఉన్నవని చెప్పక తప్పదు.

రెండు శతాబ్దాన్న ఎన్. జి. ఓ. ల పై 'శాంతభ్రా' అని ఆమాంతము తెల్లవారనిరితెరిసినట్లు 'కాబ్బాడుట ఏమి పద్ధతి' ప్రపంచములో ఏ దేశములోనైనా పరిపాలను నిర్వహించుటకు యంత్రాంగము అవసరము. దానికగు ఖర్చు రాష్ట్రపు ఖర్చులో భాగమే గదా! మొత్తము జనాభాలో— రాష్ట్రపతి ఒక వ్యక్తి, మంత్రి ఒక వ్యక్తి, న్యాయమూర్తి ఒక వ్యక్తి, వీరిలో ఒక్కొక్కరికిని జనాభా సంఖ్యకు గల సంబంధమును విరిచై వచ్చించు ధనమునకు తలసరి ఆదాయమునకు గల సంబంధముతో పోల్చిన మనకు తలతిరుగును. అట్లని వారి జీతములను తగ్గించుమా? తగ్గించకూడదు. పైపెచ్చు అధిక సౌకర్యములను, గౌరవాది మర్యాదలను ఇచ్చి వారిచేదల పొరులు కృతజ్ఞత చూపుచుందురు. ఎందువలనగా అవి ఎంతో బాధ్యత గల పదవులు, వాని ద్వారా దేశమునకు, జాతికి ఎంతో మేలు చేకూరుచుండును. ఈ సందర్భములో, గవర్నరులు లంచాల ద్వారా చాల సంపాదించుకొందురు. వారి సమ్మెకు ఏమి భూతి ఏమిటి? అనే వాక్యం వినబడింది. నిజమే! లంచగొండి జాతికి పీడపురుగు. లయితే దేశములో ప్రబలిన లంచగొండితనమునకు బాధ్యులెవరు? ఒక పరిపాలనా శాఖలోగాని, ఆఫీసులో గాని, పారిశ్రామిక వ్యవస్థలో గాని, పాఠశాలల్లోగాని, వ్యక్తి, కుటుంబములోగాను లంచగొండితనము గాని అవినీతి గాని ఉన్నదంటే ఆయా అధికారులు లంచగొండులైయుండి తీరవలసిందే! లేనిచో క్రింది వారు దారి తప్పుటకు వీలు లేదు. ఒకవేళ ఒకరిద్దరు ఉన్నచో వారిని ఆయా అధికారులే ఏరిపారవైచెదరు.

ఎన్. జి. ఓ. ల కంటే చాల దుస్థితిలో ఉన్నవారెందరు లేరు? వారి తలపరి ఆదాయమెంతో గమనించారా? అని అడిగిన వారు కూడా ఉన్నారు. నిజమే! అట్టివారు లక్షలాది ప్రజలు ఉన్నారు. వారినిపోషించుటకు పై వారినుండి వారివరకు గల వారి ఆందోళితనము లను తగ్గించుటలోనా, సంఘక మార్పుటలోనా చేయుచలనా? లేదా ప్రణాళిక ధనమును దుర్వినియోగపరచకుండా, త్వరితగతిని పురోభివృద్ధి సాధించి సర్వక్షేమ రాజ్యమును స్థాపించవలెనా?

సమస్యా పరిష్కారమునకు దనాభావమే ఆటంకముగ పేర్కొనబడినది. కావచ్చును. ఖజానా ఖాళీ అయిందంటే అవిశ్రాంతపైన అవాంతరమో, దూరదృష్టిలేనిచో తొందరపాటుగా ఖర్చు చేయుటయో, ఎంత జాగ్రత్తగా ఉన్నను అనుకొని ఖర్చులు మీరుపడుటయో గావలయును. లోటుకు కారణము ఇదమిత్థమని వెంటనే నిర్ణయించుటకు వీలు లేదు. కారణమేమైనను ప్రస్తుత పరిస్థితిని నెదుర్కొని సామరస్యములో సమస్యను పరిష్కరించవలసి యున్నది.

తోగడ చేసిన వాగ్దానములను కొన్నిటిని నెరవేర్చుటకు ప్రభుత్వం సిద్ధముగనున్నట్లు ఏ పరిస్థితులలోను ఇంటెరిమ్ రిలీఫ్ యీయ సమకాశము లేదనియు ప్రభుత్వము తెలిపియున్నారు. ఈ కష్ట పరిస్థితి దృష్ట్యా ఒక పని చేయవచ్చును. చేతనైనంత చరకు వెంటనే జీతాయము చేసి, మిగిలిన కోరికల భారమును తీర్చుటకు, ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగగుచుటకు వలయు కాలమును అంచనా వేసి, ఒక తేదీ నిర్ణయించి, ఆ లోగా ఇంటెరిమ్‌రిలీఫ్ లెక్కగట్టి ఒకే దఫాగానైనా రెండు మూడు సార్లలో గాని ఉద్యోగులకు చెల్లించుచున్నట్లు ఒక అధికార వాగ్దాన పత్రమును ప్రాసి యిచ్చి సమ్మెను విరమించుకోవ నవసరిగా ఉద్యోగులను ఆదేశించవచ్చును. వారును అందులకు అంగీకరించుట ప్రజాక్షేమము, సౌకర్యములదృష్ట్యా సమంజసమగును.

(గుంటూరు) పి. రాధాకృష్ణమూర్తి.

ఈ నిరవధికసమ్మె ఇంకెన్నాళ్లు!

ఆర్యా!

సుమారు 4న్నర లక్షల మంది ఎన్. జి. ఓలు ఇప్పాళ్ళు ప్రశాంతంగా సమ్మెచేస్తున్నారంటే వారు ప్రశంసనీయులే, కాని, సమ్మె కారణంగా, అశేష ప్రజానీకం, ఈడ్పు పడుతున్నారు. ఈ సమ్మె ఎప్పుడు ఆగుతుందో ఎవరికీ తెలియదు. ఇప్పటికే ఇరువైపుల వారు పట్టుదలతో ఉన్నారు. ఇరువైపుల వారు ఒకరి పట్టు సడలించి, ప్రజల కష్టాలను గుర్తెరగాలి. ప్రజల ఆరోగ్యము చెడిపోవుటకు భయము వేయుచున్నది. ఏ క్షణములోనైనను అంటు వ్యాధులు ప్రబలే అవకాశమున్నదని భీతి కలుగుచున్నది. ది. 9.5.71 న కొండపల్లి ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు ముఖ్యమంత్రి గారి గృహము ముందు ధరణ చేసినారు. ది. 12.5.71 న రాష్ట్రబంధుతో బంద్ చేయబడినది. అయినా అటు సమ్మెదారులు, ఇటు ప్రభుత్వము సమ్మెను విరమిస్తే బాగుండు. తాపీగా కూర్చున్నారు. ప్రజల యిబ్బందులు గమనించి వారికి సౌకర్యము కలిగించక, ప్రభుత్వము ఉద్యోగి బృందము కూడా తమ ధర్మమును మరచి ఆదర్శముగా ప్రవర్తించటయేగాక ప్రజలకు అపార నష్టములు కలిగించుచున్నారు.

ప్రభుత్వ ధర్మమేమిటి? ప్రజలకు శాంతి భద్రతలు, సుఖశాంతులు కూర్చుట ప్రభుత్వ ధర్మము. అట్లు చేయుజాలక పోవుటయేగాక అలాచక్షస్థితికి దిగజారిపోవుట అవమానకరము, అసమర్థత పూచకము. సత్రమ పరిపాలన కొనసాగింపవేగిచో తక్షణం పైదొలగి సమర్థులకు స్థానమొసగవలెను.

అట్లాగే ఉద్యోగులు కూడా ప్రజలను యిబ్బంది పరచుట అక్రమము, అన్యాయము, అధర్మము. చట్టబద్ధమైన నిదానములనుసరించి ఆందోళనము వ్యక్తపరచి తమకు జరిగిన అన్యాయమును తొలగించుకోవగును. గాని ప్రజల ఆరోగ్యము మునుగడ పాడు చేయు చర్యలు పైకొనరాదు.

ఇంతవరకు రాకూడని స్థితికి తెచ్చివారు. దీనికి బాధ్యులు యెవ్వరు కూడాను. యిక పైనా ప్రతిష్ట పాటించక శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ రంగారెడ్డి గార్ల సమక్షములో ముఖ్యమంత్రి ఉద్యోగ బృందము వారి నాయకులు కూర్చునుకొని ఇంకనదించి రాజీ కుదుర్చుకొని సమ్మె విరమింపజేసి ప్రజల కష్టములు మితి మీరకుండుటకు చేయవలసిన తక్షణ కర్తవ్యము గుర్తెరంగవలయును.

(గుడివాడ) డా. డి. పిటర్కుండేయులు
ఇండియన్ మెడికల్ సెర్వీసెస్

పరిశుద్ధ రక్షణకు స్వచ్ఛంద సేవ

ఆర్యా!

ప్రభుత్వోద్యోగులలో పాటు మున్సిపల్ ఆరోగ్య సిబ్బంది కూడా నిరవధిక సమ్మె చేస్తున్నందున మన పట్టణాలలో పారిశుద్ధ్య పరిస్థితి నానాటికి విషమ స్థితికి వచ్చింది. ఇందుకు సంబంధించిన బాధలను, ప్రమాదాలనుత్పాదించకపోడానికి పౌరులు స్వచ్ఛంద సేవచేసి, పరిసరాల పారిశుద్ధ్యం కాపాడుకొనుటకు సిద్ధపడవలసి ఉంది. ఇందుకు అన్ని సంఘాల వారు, పనివారివారి సమ్మెలను ఆపేక ఇక్కట్టులకు లోనయినారంటే, ఇది వాస్తవిక విషయమే గాని, వేరుకాదు.

ఈ విజయవాడ పట్టణంలోని, మురికి కుప్పల దుర్గంధ బాధమండే ప్రజలను పంచభూతములు కాపాడు చున్నవా అన్నటులున్నది.

పృథివి దుర్గంధానికి మూలమైన తేమను పీల్చునటలూ వుంటే, అగ్ని(సూర్యభగవానుడు) దానిని ఏపిరంప చేస్తున్నాడు. వాయువు శోషింపచేస్తూవున్నాడు. ఈ విధంగా, దుర్గంధం పలచనై, పలచనై పోగా, ఆకాశంలోనికి ఆవిరైపోతూ వరుణుడు మిక్కిలిగా వర్షింపక తోడ్పడుతున్నాడు. సమ్మె మొదలిడి 38 రోజులయినా అంటు వ్యాధులు ఏమి రానివ్వకుండా, మహాతల్లి బెజవాడ దుర్గమ్మ వీరిని కాపాడుచున్నది. కాని యీ దుర్గతి యింతేనా? ఇకనైనా ఎన్. జి. ఓ.లు సమ్మెను వెంటనే విరమించి, అశేష ప్రజానీకపు భయ భ్రాంతులను తొలగించి, బాధల నివారించి, వారి సానుభూతిని త్వరలో చూరగొనగల్గుదురని ఆశించుచున్నాను.

ఇంతవరకు సమ్మెలో పాల్గొన్న ఎన్. జి. ఓ.ల బాధలను వ్యాయవాదులైన శ్రీ ముఖ్యమంత్రిగారు సమగ్రదృష్టితో పునః పరిశీలించగలరని వేడుచున్నాను.

కె. వాగభూషణరావు,
విజయవాడ, యస్.టి.పి.సి.డెంటు, బారు అసోసియేషన్.

ప్రజల యిబ్బందులు

ఆర్యా,

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్. జి. ఓ. లు నెల రోజులనుండి సమ్మె చేయుచున్నారు. ఈ సమ్మె నిరవధికమని చెప్పుచున్నారు. పాకీవాండ్రు, శానిటరీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడ సమ్మెలో పాల్గొని యున్నారు. సమ్మె నూలయిన ప్రభుత్వ కార్యకలాపములు స్థంభించి పోయినవి. ప్రజలు యిబ్బందులు చెప్పరాని స్థితికి దిగజారినవి. నెల రోజుల నుండి వీధులుద్వక, మురుగు కాల్వలు తీయక, మరుగుదొడ్ల బాగుచేయక ఉంచేటటి యే విధముగానుండవో ఊహించుకోనగును. రోడ్ల మీద చెత్త చెదారము చచ్చిన జంతువుల కళేబరములు, పెంటకుప్పలు దుర్గంధము వీనిచున్నవి. ప్రజల ఆరోగ్యము చెడిపోవుటకు భయము వేయుచున్నది. ఏ క్షణములోనైనను అంటు వ్యాధులు ప్రబలే అవకాశమున్నదని భీతి కలుగుచున్నది. ది. 9.5.71 న కొండపల్లి ఎం. ఎల్. ఎ. లు, ఎం. ఎల్. సి. లు ముఖ్యమంత్రి గారి గృహము ముందు ధరణ చేసినారు. ది. 12.5.71 న రాష్ట్రబంధుతో బంద్ చేయబడినది. అయినా అటు సమ్మెదారులు, ఇటు ప్రభుత్వము సమ్మెను విరమిస్తే బాగుండు. తాపీగా కూర్చున్నారు. ప్రజల యిబ్బందులు గమనించి వారికి సౌకర్యము కలిగించక, ప్రభుత్వము ఉద్యోగి బృందము కూడా తమ ధర్మమును మరచి ఆదర్శముగా ప్రవర్తించటయేగాక ప్రజలకు అపార నష్టములు కలిగించుచున్నారు.

ప్రభుత్వ ధర్మమేమిటి? ప్రజలకు శాంతి భద్రతలు, సుఖశాంతులు కూర్చుట ప్రభుత్వ ధర్మము. అట్లు చేయజాలక పోవుటయేగాక అలాచక్షస్థితికి దిగజారిపోవుట అవమానకరము, అసమర్థత పూచకము. సత్రమ పరిపాలన కొనసాగింపవేగిచో తక్షణం పైదొలగి సమర్థులకు స్థానమొసగవలెను.

అట్లాగే ఉద్యోగులు కూడా ప్రజలను యిబ్బంది పరచుట అక్రమము, అన్యాయము, అధర్మము. చట్టబద్ధమైన నిదానములనుసరించి ఆందోళనము వ్యక్తపరచి తమకు జరిగిన అన్యాయమును తొలగించుకోవగును. గాని ప్రజల ఆరోగ్యము మునుగడ పాడు చేయు చర్యలు పైకొనరాదు.

ఇంతవరకు రాకూడని స్థితికి తెచ్చివారు. దీనికి బాధ్యులు యెవ్వరు కూడాను. యిక పైనా ప్రతిష్ట పాటించక శ్రీ సుబ్బారెడ్డి, శ్రీ రంగారెడ్డి గార్ల సమక్షములో ముఖ్యమంత్రి ఉద్యోగ బృందము వారి నాయకులు కూర్చునుకొని ఇంకనదించి రాజీ కుదుర్చుకొని సమ్మె విరమింపజేసి ప్రజల కష్టములు మితి మీరకుండుటకు చేయవలసిన తక్షణ కర్తవ్యము గుర్తెరంగవలయును.

(గుడివాడ) డా. డి. పిటర్కుండేయులు
ఇండియన్ మెడికల్ సెర్వీసెస్

సుబ్బారెడ్డి, రంగారెడ్డిల మధ్యవర్తిత్వం

శ్రీ లక్ష్మణదాసు ఆశాభావం

పాతపట్నం, మే 23: ప్రశాంతంగాను విజయవంతంగాను ప్రభుత్వోద్యోగులు సమ్మె సాగిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ లంకలపల్లి లక్ష్మణదాసు ఉద్యోగులను అభినందించారు. సమ్మెవల్ల పరిపాలనా యంత్రాంగం స్థంభించిపోయిందన్నారు. ప్రస్తుతం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేబూనడం జరుగలేదన్నారు.

ప్రతిష్టా సమస్యగా పరిణమించక వివాద పరిష్కారానికి సరయిన భూమికతో ఉద్యోగులు కలిగి ఉండాలన్నారు. రాష్ట్రప్రభుత్వోద్యోగుల జీతాలను కేంద్ర ఉద్యోగులతో సరి సమానంగా పెంచడానికి కేంద్రం విధులను కేటాయించి ఉండవలసిందన్నారు. శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, శ్రీ పి. రంగారెడ్డిల మధ్యవర్తిత్వంతో సమ్మె త్వరలోనే విరమింపబడటం జరుగగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

శ్రీకాకుళంజిల్లా స్వతంత్రపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ పైల సుబ్బారావు ఉద్యోగుల కోర్కెలకు జతపరిచారు.

పాతపట్నం తాలూకా సంయుక్త కార్యాచరణ మండలి అధ్యాపక నిన్న సమావేశం జరిగింది. ఆ సమావేశంలో శ్రీ మకిలపు లక్ష్మణదాసు, శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ ఒ. వి. ఎస్. శాస్త్రి, శ్రీరాజరత్నంలు ప్రసంగించారు.

గూడవల్లి పాటశాల రజతోత్సవము

తెనాలి, మే 23: గూడవల్లిలోని ముని స్వామినాయుడు మునిసిపల్ ఉన్నత పాటశాల రజతోత్సవాలు రెండు రోజులు జరిగాయి.

రేపల్లె సమితి అధ్యక్షుడు శ్రీ రాజగోపాలరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పాటశాల ఆవరణలో నిర్మించిన కళామందిరాన్ని శాసన సభ్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రారంభోత్సవం చేశారు. 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించారు. కొంత మొత్తాన్ని శ్రీ మంటా బలరామయ్య విరాళం యిచ్చారు.

రజతోత్సవాలకు శ్రీ జాగర్లమూడి ఆంధ్ర మహిళ ఎం. పి. ప్రారంభోత్సవం జరిపారు విద్యాభివృద్ధికి శ్రీ మనిస్వామి నాయుడుచేసిన సేవలను ప్రశంసించారు.

శ్రీ కె. సత్యనారాయణ చౌదరి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగింది. శ్రీయుతులు ఎన్. వి. రత్నమాచార్యులు, నారాయణరావు, శ్రీశ్రీ, కొండవీటి వెంకట కవిలు కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ప్రదానోపాధ్యాయుడు శ్రీ మంటా సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

పల్లపట్ల సమితి అధ్యక్షుడు శ్రీ తుంగల రాధాకృష్ణమూర్తి అర్బన్ సైప్పు ప్రదర్శన కు ప్రారంభోత్సవం చేశారు.

ఆంధ్రప్రదేశ్ పౌర కార్మిక న్యాయమూర్తి శ్రీ పాంగ శివరావు అధ్యక్షతన సభ జరిగింది. ప్రయోజేటు విద్యాసంస్థలలో విద్య బోధన బాగున్నదన్నారు.

విద్యా విషయాల సమీక్షించవి రాష్ట్ర పరిమితిలో ఉంచాలని గుంటూరు పి. జి. కేంద్రం ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సచ్చితానందమూర్తి చెప్పారు.

శ్రీయుతులు శ్రీశ్రీ, డా. కె. వీరయ్య, తుంగల రాధాకృష్ణమూర్తి, శేషగిరిరావులు ప్రసంగించారు. డా. కె. వీరయ్య బహుమతి ప్రదానం చేశారు.

పాటశాల కరస్పాండెంట్ శ్రీ జి. నాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రెండవ రోజున శ్రీ ఇ. వీరరాఘవయ్య అధ్యక్షతన అష్టావధానం జరిగింది. శ్రీ గద్దె వీరరాఘవయ్య చిత్రపటాన్ని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం ఆవిష్కరించారు.

పాటశాల పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. శ్రీ జి. వాగేశ్వరరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి)

గుంతకల్లు, మే 23— గుంతకల్లు యువజన కొత్త కాంగ్రెస్ కమిటీగా శ్రీ ఆర్. రామచంద్రన్ అంబేడకర్ ఎన్నికైనారు.

క్రిందివారితో కార్యవర్గం నిర్మాణ పనులలోనున్నది.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పన

కరీంనగర్ జిల్లాలో రు. 20 లక్షలతో పథకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కరీంనగర్, మే 23: కరీంనగర్ జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనకు రు.20 లక్షల వ్యయంతో సత్వర పనిచాన్నిచ్చే పథకం మంజూరయింది.

దేశమందంతటికి మూడు వందల రోజులు పనిపాటలు కల్పించడానికి 1971—72లో అమలు పరచడానికి రు. 12.50 లక్షల వ్యయంలో ఒక పథకం ఏర్పరచారు. జిల్లాలోని ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో విభిన్న పథకాలను చేర్చారు. జిల్లా అంతటా గ్రామీణ ప్రాంతాలలో పనిపాటలకు వీలు కలిగే విధంగా చూస్తారు.

ఈ పథకం రూపొందించడంలో జిల్లాను మూడు ప్రాంతాలుగా విభజించడం జరిగిందని కలెక్టరు శ్రీ ఎన్. వి. సుబ్రహ్మణ్యం చెప్పారు. పోనంపాడు జోను, లోయర్ మానేరు ప్రాజెక్టు ప్రాంతం, ప్రాజెక్టేతర ప్రాంతం. జిల్లాలో బాగా వెనుకబడిన ప్రాంతం.

ప్రాజెక్టు ప్రాంతంలో కమ్యూనికేషన్ పైప్ ప్రాజెక్టు ప్రాంతం కాని చోట మైనర్ ఇరిగేషన్, భూసార పరిరక్షణ, వెనుకబడిన ప్రాంతంలో భూసార పరిరక్షణ, మైనర్ ఇరిగేషన్, కమ్యూనికేషన్లు, గ్రామీణ ప్రాంతాల గృహనిర్మాణ పథకం వెనుకబడిన కార్యక్రమాలు అమలు పరచాలని ప్రతిపాదించారు.

1971-72 కు కేటాయించిన రు. 12.50 లక్షలలోను భూసార పరిరక్షణకు రు. 3.75, గ్రామీణ ప్రాంతాల గృహనిర్మాణానికి లక్ష రూపాయలు, మైనర్ యిరిగేషనుకు నాలుగు లక్షల రూపాయలు, కమ్యూనిటీ యిరిగేషన్ పనులకు రెండు లక్షల రూపాయలు, కమ్యూనికేషనులకు రు. 3.55 లక్షలు కేటాయించారని కలెక్టరు చెప్పారు.

—:o:—

వేటపాలెంలో సంతాసలక్ష్మి నాటకప్రదర్శన

వేటపాలెం, మే 23: వేటపాలెం లలిత కళాసమితి వారు శ్రీ గొల్లపూడి వేంకట రంగం (శ్రేష్ఠి, స్మారక జరిపారు స్థలంలో కుటుంబ నియంత్రణ అదర్శాన్ని ప్రచారం చేస్తే సంతాసలక్ష్మి అనే నాటకాన్ని ప్రదర్శించారు.

శ్రీ కొట్టిపాటి గంగాధరరావు ఈ నాటకాన్ని రచించారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫామిలీ ప్లానింగ్ బ్యూరోవారు ఉత్తమ నాటకంగా దీనిని నిర్ణయించారు.

శ్రీ పి. ఎల్. ఎన్. అయ్య, శ్రీ పి. ముండ రామశాస్త్రి, శ్రీ వై. బలరామశాస్త్రి శ్రీమతి వేనపాటి సత్యవతి, పవిత్ర, లక్ష్మి, సుబ్బారావులు యదోచితంగా నటించారు.

ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మహంతి అధ్యక్షతన వహించారు. డాక్టరు కొట్టిపాటి గంగాధరరావుకు, విద్యార్థి పేరిట సామశారి కవికి మణిలి తరువున సన్మానాలు జరిగాయి. కళాసమితి అధ్యక్షులు శ్రీ నాయిని సుబ్బారావు స్వాగతము పరిచయం చేశారు. శ్రీయుతులు వి. జి. కృష్ణ, వానికి మల్లికార్జునరావులు ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ లల్లా శ్రీరామమూర్తి వందన సమర్పణ చేశారు.

మార్కాపురంలో శంకరజయంతి

మార్కాపురం, మే 23: మార్కాపురం పట్టణంలో శంకర జయంత్యుత్సవసమితి సంఘము వారి యాజమాన్యాన రెండు రోజులు జయంత్యుత్సవాలు జరిగాయి. శంకర భగవత్పాదుల ఛాయా పటమునకు పూజలు అర్చనలు, సమాన్యాన పూర్వక రుద్రాభిషేకములు చేశారు. వేద మంత్రములతో ఊరేగింపు జరిగింది. శ్రీయుతులు పాటేల వెంకట శేషగిరిరావు రాయప్రోలు మల్లికార్జునశాస్త్రి లు ఆది శంకరుల జీవిత చరిత్రను గూర్చి ఉపన్యసించారు. శ్రీ అక్కిచెర్ల శ్రీరామశర్మ పారిజాత కాలక్షేపము చేశారు. అన్నసంతర్పణ కూడా జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీయుతులు తోటపల్లి వీరరాఘవయ్య, అమంచి కృష్ణమూర్తి, కృష్ణాష్టమి జయప్రదంగా నిర్వహించారు. (స్వ.వి)

తిరుమల—తిరుపతి దేవస్థానం ధర్మప్రతిష్ఠానం కార్యనిర్వాహక సభ్యత్వం

తిరుపతి, మే 23: తిరుమల—దేవస్థానంచే నెలకొల్పబడిన ధర్మప్రతిష్ఠానము మొదటి కార్య నిర్వాహక వర్గ సభ్యులుగా ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షులు శ్రీ బి. వల్లభుల పురుషోత్తం నియమింపబడినారు. ఆంధ్రప్రదేశములోను ఇతరత్రాను హిందూ ధర్మ ప్రచారమును సాగించడం యీ సంస్థ ఉద్దేశ్యం.

కూరాడ గ్రామంలో సప్తాహం

కూరాడ, మే 23: కృష్ణాజిల్లా కూరాడ గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి దేవస్థానంలో శ్రీ కూరాడ రామచంద్రరావు కుమార్తె వెంకట సుసింహారావు యూజమాన్యమున హరేరామ రామహరే హరేకృష్ణ కృష్ణ హరే అనే నామం 49 రోజులు నిత్యము రేయింబగళ్లు జరిపి అభిషేకములు, పూర్ణాహుతి జరిపారు. యీ సప్త సప్తాహములకు గ్రామంలో గల భజన సమాజములే గాక యితర గ్రామాదుల నుండి అనేక భజన సమాజములు పాల్గొన్నాయి. కార్యక్రమము నిర్విఘ్నంగా సాగింది.

చేయబడినది — జాయింట్ కన్వీనర్లు శ్రీ పి. నాగేంద్రప్ప, శ్రీ బి. శంకరయ్య, కోశాధికారి శ్రీ కె. శేషయ్యాచారి, వీప్

తూర్పు బెంగాల్ సమస్య :

మధ్యవర్తిత్వానికి గఫార్ ఖాన్ సిద్ధత: పాక్ పాలనం

సమాఖ్య పద్ధతి మంచిదని బాద్షాఖాన్ సూచన

న్యూఢిల్లీ, మే 23: తూర్పు బెంగాల్ పరిస్థితి పై శాంతియుత పరిష్కారం కనుగొనడానికి తాను మధ్యవర్తిత్వం నెరపుతానని బాచ్ ఖాన్ అబ్దుల్ గఫార్ఖాన్ పాకిస్తాన్ ప్రభుత్వానికి తెలిపారు.

ఈ లేఖను పాక్ ప్రభుత్వం ఇంతవరకు ఏలాంటి సమాధానం పంపలేదని తెలియవచ్చింది.

పాకిస్తాన్‌లో ప్రస్తుత పరిస్థితి నెలకొనడానికి పెట్టుబడిదారి వర్గాలు, అధికార వ్యామోహులు, స్వార్థపరులు కారకులని గఫార్ఖాన్ అభిప్రాయం పడినట్లు పేర్కొనబడింది.

తూర్పు బెంగాల్ సమస్యను ప్రేమ, వాత్సల్యాలతో శాంతియుత పద్ధతులలో పరిష్కరించాలని గఫార్ఖాన్ నిన్న కాబూల్‌లో చెప్పారు.

"నేను చాలా కాలం నేని పున్నప్పటికీ పాక్ ప్రభుత్వానికి నేను చేసిన విజ్ఞప్తులకు సమాధానం రాలేదు, అని ఆయన అన్నారు.

జలాలాబాద్‌లోని పాకిస్తాన్ రాయబార కార్యాలయ ప్రతినిధి ద్వారా బాద్షాఖాన్ తన విజ్ఞప్తి గల లేఖను పాక్ ప్రభుత్వానికి పంపారు. పాక్ రాయబార ప్రతినిధి బాద్షాఖాన్‌ను పెక్కుసార్లు కలుసుకున్నారు.

బాద్షాఖాన్ పాక్ రాయబార ప్రతినిధితో మాట్లాడుతూ, సైనిక నాయకులు పరిస్థితిని పూర్తిగా అధ్యయనం చేశారని, ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం పాకిస్తాన్ సమైక్యతకు కాక అధికారం నిలబెట్టుకొనడానికేనని చెప్పారు.

పంజాబ్‌కు చెందిన పెట్టుబడిదారులు, సైనిక నాయకులు అధికారం తమకే దక్కాలని భావిస్తున్నారు.

తూర్పు బెంగాల్ ప్రజలను కలుపుకొనడానికి పంజాబ్, సింధు, బెలూచిస్తాన్‌ల ప్రతినిధులతో కలసి తాను తూర్పు బెంగాల్ పర్యటించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం అనుమతించాలని బాద్షాఖాన్ సూచించారు.

సైనిక పాలన ప్రారంభమైన తర్వాత తూర్పు బెంగాల్‌లో జరుగుతున్న భయోత్పాత చర్యల పట్ల బాద్షాఖాన్ దిగ్భ్రమను, విచారాలి వ్యక్తపరిచారు.

బాద్షాఖాన్ తన ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"ఏమిటీ పరిస్థితి ? ఎందుకిలా జరిగింది. ఇదంతా ఆగుతుంది ? బెంగాలీలు విదేశీయులు ముస్లిములు. వారికి ఎవరి పట్లకంటే పాకిస్తాన్ పట్లనే అధిక విశ్వాసం వున్నది. వారి కృషి వల్లనే పాకిస్తాన్ ఆవిర్భవించింది. వారిని విభజనకు పూర్వం బెంగాల్‌లోనే ముస్లిం లీగ్ ప్రభుత్వం వుండేది.

ఆవాడు బలూచిస్తాన్‌లోగాని, సింధులో గాని, పంజాబ్‌లోగాని ముస్లింలీగ్ ప్రభుత్వ మనేది లేదు.

ఈనాడు పాకిస్తాన్ అధికారులు మతం పేరుతో ప్రజలకు ద్రోహం చేస్తున్నారు మోసం చేస్తున్నారు.

ఇస్లామ్ పేరుతోను, పాకిస్తాన్ పేరుతోను అధికారం కొనసాగించ జూస్తున్నారు.

కాని ఈవాడు బెంగాల్‌లో జరుగుతున్న ఘటనలు ఏమిటి ? ఇదేనా ఇస్లామ్ అంటే? ఇది పాకిస్తాన్ పంక్షేమంకోసం జరుపుతున్న చర్యలా ? ప్రజలు సైనిక పాలన క్రింద శాశ్వతంగా అణచివేయ బడుతున్నారని నేను చెప్పదలచాను.

పాకిస్తాన్ ఏర్పడిన రోజున ఏమి జరిగింది. పాక్ పాలకులు ఈవాడు బెంగాల్‌ను అడ్డం పెట్టుకుని ఏ నాటకం ఆడుతున్నారో అవాడు ఫక్తున్నను అడ్డం పెట్టుకుని అదే నాటకం ఆడారు.

పాకిస్తాన్‌లో అన్నైక్యతను, ద్వేషాన్ని పుష్టిపరచడ్డని పంజాబి పెత్తందార్లకు పెట్టుబడిదారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రస్తుత పరిస్థితి బల ప్రయోగంవల్ల పరిష్కారం కాదు. బెంగాల్‌లో యుద్ధాన్ని ఆపండి. మనమంతా సోదరులవలె సమావేశమవుదాము. ప్రేమ, వాత్సల్యాల ద్వారా సమస్యను పరిష్కరిద్దాము.

పాకిస్తాన్ వినాశనానికి మనం అనుమతించరాదు. తోడన ఒకసారి నేను చెప్పిన ఈ మాటలను పాక్ అధికారులకు ఇప్పుడు గుర్తు చేస్తున్నాను.

ముజిబుర్ రెహమాన్‌నా యకత్వాన గలపార్టీ మెజారిటీ స్థానంలో వున్నది. అది ఆమోదించకుండా ఏ పరిష్కారమూ కుదరదు.

భుట్టో పాపాల్ మెజారిటీని మనం ఎలా అంగీకరిస్తాము ? ఒక ప్రాంతం వారి ఆధిక్యాన్ని మిగతా ప్రాంతాలపై రుద్దడానికి ఎలా అంగీకరిస్తాము? కేంద్రీకృతమైన పాలన వల్ల మనం ఎన్నో బాధలకు గురి అయ్యాము.

మనం అర్థికంగా, సాంఘికంగా, సాంస్కృతికంగా ఇన్ని సంవత్సరాలుగా దోపిడికి గురి అయ్యాము. మన ప్రజాస్వామ్య రాజకీయ, సాంఘిక హక్కులు నిరాకరించబడినవి. పేదలు మరింత పేదలుగాను, ధనికులు మరింత ధనికులుగాను మారారు. మళ్లీ ఈ అనుభవాలు కష్టాలకులోను కావద్దు. ఎట్టి పరిస్థితిలోను కేంద్రీకృత పాలనకు అంగీకరించరాదు.

మేము మీ సోదరులుగా వుండాలని మీకు (పాక్ పాలకులు, పంజాబీలు) కోరుతుండే వంతోషంగా అంగీకరిస్తాము. కాని బలవంతంగా బ్రతికే స్థితిలో మాత్రం కాదు అని బాద్షాఖాన్ తన ప్రకటనలో పేర్కొనారు.

బంగ్లాదేశ్‌లో నిర్బంధ శిబిరాలు

అగర్తలా, మే 23 : తూర్పు బెంగాల్‌లో పాక్ సైన్యాధికారులు నిర్బంధ శిబిరాలను నెలకొల్పారని దాకా నుంచి మొన్న ఇక్కడకు వచ్చిన ఒక పత్రికేయుడు తెలియజేశారు.

ఈ శిబిరాలలో కైదీలు అగచాట్లు పడ్డ వాతిశయమని అయన చెప్పారు.

గత మార్చి 25వ తేదీన పాక్ సైన్యం ప్రజలపై పాశ్యాకాండ ప్రారంభించిన తర్వాత తమ మిత్రులు ఒకనిని నిర్బంధ శిబిరంలో రెండు వారాలు ఉంచారని ఆ పత్రికేయుడు తెలిపారు.

ఒక పెద్ద గదిలో 200 మంది కైదీలను ఉంచారని, ఒక్కొక్కరు కాళ్లు చాపుకొనడానికి కూడా స్థలం ఉండేది కాదని, ఒక్కొక్క కైదీకి గుప్పెడు మెతుకులు, కొద్దిగా ఉప్పు, రెండు గ్లాసుల మంచినీరు ప్రతిరోజూ ఇస్తున్నారు అని, స్నానానికి సౌకర్యాలు లేవని ఈ పత్రికేయుడు చెప్పారు.

ఒక నిర్బంధ శిబిరంనుంచి తప్పించుకుని పోవడానికి ప్రయత్నించిన యువకుని పాకిస్తాన్ సైనికులు కాల్చివేశారు. ఆ తరువాత ఆ యువకుని శవాన్ని శిబిరం ముందున్న గేటు వద్ద ఒక స్థంభానికి వేలాడగట్టారు.

మరొక రోజున నిర్బంధ శిబిరంలోని సాయుధులైన గస్తీ సైనికులు ఒక వృద్ధుని చితకబాదారు. ఆ వృద్ధుడు ఆ శిబిరాన్ని తనిఖీ చేయడానికి వచ్చిన బ్రిగేడియర్‌తో కొన్ని విషయాలు చెప్పినందుకు సైనికులు చావబాదారు.

ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా కార్మికుల మహాసభ

7, 8 తేదీలలో గుంటూరులో

విజయవాడ, మే 23: పశ్చిమ బెంగాలులో ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబాసు నాయకత్వాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా కార్మికుల 6వ మహాసభ గుంటూరులో జూన్ 7, 8 తారీఖులలో జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ మోటారు వర్కర్సు సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ప్రసాదరావు తెలియచేస్తున్నారు.

ఎన్నికల ఉద్యమంలో ప్రస్తుతం నిమగ్నులైవున్న శ్రీ జ్యోతిబాసు జూన్ 8న పాయింట్రం గుంటూరు గాంధి పార్కులో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారని ఆయన తెలియచేశారు.

—:o:—

అకునూరులో పాఠశాల భవనం

ఉయ్యూరు, మే 23 : ఉయ్యూరు పంచాయితీ సమితిలోని అకునూరు గ్రామంలో రు. 26 వేల ఖర్చుతో నిర్మించబోవు ప్రాథమిక కొత్త పాఠశాలకు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి పాఠశాల ఆటస్థలానికి ఆమరకము రు 25 వేలు ఖరీదు చేసే 105 సెంట్ల స్థలాన్ని గ్రామస్థులు విరాళంగా యిచ్చారు. శ్రీ ఎ. వి. సత్యనారాయణ అధ్యక్షతన బహిరంగసభ జరుపబడినది. గ్రామస్థులు విద్యాభిరుచులు పట్ల చూపిన పట్టుదలను శ్రీ రామమోహనరావు కొనియాడారు. ఈ గ్రామంలో జానియర్ కళాశాల స్థాపించుటకును, ప్రాథమికోన్నత పాఠశాలకు స్థలము దానము చేయుటకును గ్రామస్థులు సహకరించినందుకు వారిని అభినందించారు.

—:o:—

చైనా సహాయం

ఇస్లామాబాద్, మే 23:తూర్పు బెంగాల్‌లో సహాయ కార్యక్రమాలకోసం రెండు టన్నుల పాల పొడిని చైనా సహాయం చేసినందుకు పాక్ ప్రభుత్వం కృతజ్ఞత తెలిపింది.

21 నుంచి పార్లమెంట్ సమావేశం ప్రారంభం

361 కొత్త బిల్లులు ప్రతిపాదన :

రాజ్యాంగ సవరణ బిల్లులకు తగు వ్యవధి లేని స్థితి

న్యూఢిల్లీ, మే 23 : సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు బడ్జెట్ సమావేశం పన్నెండు వారాలపాటు సాగుతుంది. ఈ సమావేశం అర్థిక వ్యవహారాలపై ప్రధానంగా పరిశీలిస్తుంది. రాజ్యాంగ సవరణల వంటి ప్రధాన శాసనాలకు వ్యవధి తగినంత ఉండదు.

ప్రస్తుత సూచనల ప్రకారం, పార్లమెంటు సమావేశం ప్రారంభ దశలో ఆంతరంగిక భద్రతా బిల్లు, సాధారణ భీమా బిల్లు లను ప్రవేశపెడతారు. ఈ రెండు బిల్లులను అర్జెన్సీ స్థానే ప్రతిపాదించవలసి ఉంది. భీమా బిల్లును ఆమోదించడంతో, సాధారణ భీమా కంపెనీల నిర్వహణను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడానికి పార్లమెంటు సమ్మతి లభించినట్లు కాగలదు.

పార్లమెంటు సమావేశంలో ప్రతిపాదించడానికి ఉద్దేశించిన తాత్కాలిక జాబితాలో 361 కొత్త బిల్లులు ఉన్నాయి. అయితే వీటిలో రాజ్యాంగ సవరణ బిల్లులు ఏవీ లేవు.

ప్రాథమిక హక్కులను సవరించే హక్కును పార్లమెంటుకు పునరుద్ధరించే రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఇంకా ఖరారు చేయలేదని తెలుస్తోంది. సాధారణ భీమా కంపెనీల నిర్వహణను స్వాధీనం చేసుకొనే బిల్లును కూడా రాజ్యాంగ సవరణలోనే ముడిపెట్టగలరని భావిస్తున్నారు. ఇందువల్ల ఈ కంపెనీలకు పరిహారం విషయం చిక్కులకు తావే తీయకుండా ఉంటుంది.

ఈ విషయంపైన, మాజీ సంస్థానాధీశుల భరణాలను, సౌకర్యాలను రద్దు చేసే ఇతర విషయాలపైన ప్రభుత్వ చర్యలను వివరించే కార్యక్రమం పార్లమెంటు సమావేశపైన రెండు, మూడు వారాలలో తెలియగలదని భావిస్తున్నారు.

రైల్వే బడ్జెట్‌ను ఈ నెల 24న, సాధారణ బడ్జెట్‌ను 28న ప్రతిపాదిస్తారు. అర్థిక పద్దులు రెండు పనులకు 25న అందజేస్తారు.

ఈ రెండు బడ్జెట్‌లకుతోడు, మైసూరు, గుజరాత్‌లలో రాష్ట్రపతి పరిపాలన విధింపుపై పరిశీలించి, ఆ రెండు రాష్ట్రాల బడ్జెట్‌లను పార్లమెంటు ఆమోదించవలసి ఉంది.

ప్రజల కార్యక్రమం ప్రకారం పైనాన్స్ బిల్లు అన్నా 28వ తేదికి ముందు ఆమోదించబడదు.

సమావేశం ప్రారంభమైన రోజున బంగ్లాదేశ్ పరిణామాలపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఈ విషయంపై సోమవారం నాటి ప్రశ్నలకు సమాధానంగా విదేశాంగ మంత్రి ఒక ప్రకటన చేస్తారు.

రాజ్యసభ జూన్ 18 న వాయిదా పడి, వారంగు వారాల తర్వాత మరల సమావేశం అవుతుంది. ఈ మధ్య కాలంలో వివిధ శాఖల పద్దులపై లోక్‌సభ ఓటుచేసి, పైనాన్స్ బిల్లుపై పరిశీలన పూర్తి చేస్తుంది.

పింగళి మృతి సినీ, నాటక రంగాలకు తీరని లోటు

పసల సూర్యచంద్రరావు జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: సుప్రసిద్ధ కవి, రచయిత శ్రీ పింగళి నాగేంద్రరావు నిర్యాణం పట్ల తమ సంతాపం ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ పసల సూర్యచంద్రరావు ఈ క్రింది ప్రకటన చేశారు.

సుప్రసిద్ధ నాటక, సినిమా రచయిత శ్రీ పింగళి నాగేంద్రరావు నిర్యాణంవల్ల తెలుగు నాటక, సినీ రంగాలకు తీరని లోటు ఏర్పడింది. శ్రీ నాగేంద్రరావు రచనా వ్యవసాయాన్ని పర్యవలోకిస్తే చారిత్రిక, పౌరాణిక, నాటక సినీ రచనలలో వారి స్థానాన్ని ఆక్రమించగల రచయిత యితరులు అతనికి అభిస్తాడా అని అపిపిస్తున్నది.

"శ్రీ నాగేంద్రరావు మేటి కవి, రచయిత మాత్రమే కాదు. ఆయన మేటి నాటక ప్రయోక్త, నిర్వహణాదక్షుడు. వారి ప్రయోగ దక్షతకు, నిర్వహణాదక్షతకుకీర్తి పతాక బందరు ఇండియన్ డ్రమాటిక్ కంపెనీ వారి నా రాజా, వింధ్య రాణి నాటక ప్రదర్శనలు. వింధ్య రాజుగా కీర్తిశేషులు డి. వి. సుబ్బారావు, సింధ్య రాణిగా శ్రీ తోట వెంకటేశ్వరరావు వీరి దర్శకత్వంలో కళాశిఖరాలను చేరుకుని ఆంధ్ర ప్రేక్షక లోకానికి ఉత్తమ కళాఖండాలను అందించారు.

"వీరి జేబున్నిసా నాటకం నాటి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం ఆగ్రహానికి గురి అయి నిషేధించబడింది.

"ఇక సినీ రంగంలో అనేక చారిత్రిక, పౌరాణిక చిత్రాలకు మాటలు, పాటలు వ్రాసి వారు ఎనలేని కీర్తి నార్జించారు. వీరి సంభాషణలు మంచి పదునుగా, రసస్ఫోరకంగా, చెవుల కింపుగా వుంటాయి.

"ఘటమ్మూరు కృష్ణారావుగారి కృష్ణప్రతిక దర్బార్‌లో ప్రముఖుడు శ్రీ నాగేంద్రరావు, ఘటమ్మూరి, అనసి, కాటూరి మొదలైన కళావేత్తల సభకు మేటి అనిపించుకున్న కళావేత్త శ్రీ పింగళి నాగేంద్రరావు.

"నాగేంద్రరావు నిరాడంబర జీవి. సౌమ్యుడు, స్నేహపాత్రుడు, జాతీయవాది.

"ఆంధ్రులకు గర్వకారణమైన ఈ కళా వేత్త నిర్యాణం తెలుగు ఆంధ్ర రసిక లోకానికి తీరని లోటు. వీరికిదే నా శ్రద్ధాంజలి. నటరాజ వారి ఆత్మకు శాంతి కలిగినంగాక అని శ్రీ సూర్యచంద్రరావు పేర్కొన్నారు.

—:o:—

విజయవాడ, మే 23 : ఈనెల 17 వ తేదీ మధ్యాహ్నం, బీసెంటురోడ్‌లోని లాడ్జిపై పోలీసులు దాడిచేసిన కేసులో, జాతగ్రహం నడుపుతున్న వేరాబత్తినాను యజమానికి 100 రూపాయలను చిట్టీనీక ఆడుతున్న నిరానికి 32 మందికి ఒక్కొక్కరికి 50 రూపాయల వంతున, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ పూర్ణచంద్రరావు విస్తుటిరోజు జరిపిన విచారణ విధించారు.

శరణార్థుల సమస్య పరిష్కారానికి జాతీయకృషి: శ్రీమతిగాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 23 : బంగ్లాదేశ్ నుంచి ప్రవాహంగా శరణార్థులు వస్తున్నందున ఏర్పడిన సమస్యను పరిష్కరించడానికి జాతీయ కృషి, అంతర్జాతీయ గుర్తింపు అవసరమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

కొత్తకాంగ్రెసు పార్లమెంటరీపార్టీ సర్వసభ్య సమావేశంలో శ్రీమతి గాంధి మాట్లాడుతూ 32 లక్షల కాందిశీకుల రాకతో పాకిస్తాన్ అంతరంగిక వ్యవహారం మన అంతరంగిక సమస్య అయిందన్నారు. శరణార్థుల భారం రోజు రోజుకు పెరుగుతున్నదనీ, ఇప్పుడు ఇది మోయురాని భారమైందనీ, అన్నారు.

ప్రతిని తమ ప్రసంగంలో హెచ్చు భాగాన్ని బంగ్లాదేశ్‌లోని పరిణామాల పట్ల భారతదేశం ఆందోళనను వ్యక్తం చేయడానికే వినియోగించారు.

బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని గుర్తించే విషయాన్ని శ్రీమతి గాంధి ప్రస్తావించలేదని తెలుస్తోంది. కాని ప్రమాదాలకు, ఇతరులు పైఖరులకు భయపడకుండా అక్కడ జాతీయత గురి అవుతున్న ప్రజల పట్ల సాను భూతిని ప్రకటించవలసిన అవసరం ఉన్నదని చెప్పారు. బంగ్లాదేశ్ ప్రజలకు సహాయం చేయాలన్న ఉద్దేశం ఒక్కటే తప్ప మనకు వేరు ఆకాంక్ష లేదన్నారు.

పాకిస్తాన్ వ్యవహారాలలో జోక్యం చేసుకోవాలన్న ఉద్దేశం భారతకు లేదనీ, కాని బంగ్లాదేశ్‌లో ఏమి జరిగినా అది భారతకు ఆందోళనకారి అవుతున్నదనీ, దీనికి కారణం అక్కడి సంఘటనల ప్రభావం మనపై అధికంగా ఉన్నదనీ, ఈ ఆందోళనను జోక్యంగా భావించరాదే వీలు లేదని ఆమె అన్నారు

భారతదేశానికి వచ్చిన శరణార్థుల ఆరోగ్య, మానసిక గాయాలను మాన్పడానికి కృషి చేయవలసినదిగా సభ్యులకు ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఏదో ఒక రోజున వారు తమ దేశానికి తిరిగి వెళ్లిపోవాలని మనం విస్మరించరాదన్నారు. తిరిగివెళ్లిన తరువాత వారికి భద్రత ఉండే పరిస్థితులను కలుగజేయడంపై ప్రపంచ దేశాల దృష్టిని నిలిపేటట్లు చేయవలసి ఉన్నదన్నారు. వారిని చిత్రవధ కాదడానికి తిరిగి పంపలేమన్నారు.

శరణార్థులు వచ్చిన పశ్చిమబెంగాల్, అస్సాం, త్రిపుర, మేఘాలయ రాష్ట్రాలు చిక్కులు ఎదుర్కొనవలసి ఉన్నదన్నారు. శరణార్థుల సమస్య మొత్తం దేశాన్ని దెబ్బతీసిందన్నారు. దీనిని ధైర్యంగా ఎదుర్కొనడానికి భారతప్రభుత్వం, ప్రజలు పరిపక్వత వరకు ప్రయత్నిస్తున్నారు.

పార్టీ కర్తవ్యంపై హెచ్చరిక

ప్రజలు పార్టీపై పెట్టుకున్న ఆశలను సభ్యులు నెరవేర్చగలరనే భావిస్తున్నామని శ్రీమతి గాంధి అన్నారు. ఉత్పత్తి పాదనకు బ్యాంకు ఋణాల వంటి పథకాలు విజయంగా ప్రజలకు ఉపయోగపడేటట్లు చూడడం వంటి నిర్మాణాత్మక కార్యక్రమాన్ని సభ్యులు చేపట్టాలన్నారు.

పార్టీ దశమాత్ర కార్యక్రమంలో ఒక ముఖ్య విషయమైన సాధారణ ప్రజా జాతీయాన్ని పార్లమెంట్ బడ్జెట్ సమావేశం చర్చిస్తుందన్నారు.

రైఫిల్ ఫ్యాక్టరీవద్ద పోలీసు కాల్పులు

కలకత్తా, మే 23 : ఇక్కడికి 26 కిలోమీటర్ల దూరంలో ఇచ్చాపూర్‌లోని రైఫిల్ ఫ్యాక్టరీ ముందు ప్రదర్శనలు జరుపుతున్న కార్మికులపై పోలీసులు విన్న రెండు రౌండ్లు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించాడు. అయితే ముగ్గురు చనిపోయారనీ, 8 మంది గాయపడ్డారనీ కార్మిక సంఘాల వర్గాలవారు చెప్పారు. కార్మికులు రాళ్ళు విసరగా ఎదురుగు పోలీసులు గాయపడ్డారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు : ఉ. 7.00 సా.1.50. రా. 7.00, ఆంగ్లంలో వార్తలు : ఉ. 6.15, 8.15 సా. 1.30. రా. 6.00 రా. 9.00, 10.30.

మంగళవారం, మే 25

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిసుధాకరాలి 6.50 స్తుతిమాల 7.30 ఎమ్. ఎల్. ప్రభుల్ల 8.30 విజయవాడవలె

మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మిక కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ

సా. 5.30 కాష్టాంతరంగ్ 5.55 ప్రసార విశేషాలు 6.25 వ్యవసాయదారులకు 7.15 వ్యవసాయం 7.30 ఎమ్. ఎల్. ప్రభుల్ల 8.00 పరిచయపత్రం 9.15 నీవు 10.35 జనగణమన.

కడప : 333.3 మీ

విశాఖపట్నం : 322.6 మీ.

సా. 5.30 నుండి రా. 11.05 వరకు

హైదరాబాద్-బి

(217.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత 6.45 డిస్కర్ కైకిని 7.15 యువవాణి

మ. 2.00 స్వరమంజరి 2.20 స్వరమండలి

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 8.15 ప్రసంగం 8.30 సుగంధసంగీత 9.00 ఫిల్మ్‌గానే 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

విశాఖపట్నం : 322.6 మీ

ఉ. 6.00 నుండి 9.00 వరకు

మ. 12.00 నుండి 2.00 వరకు

ఉ. 6.00 వందేమాతరం 6.30 భక్తి రంజని 6.45 సూక్తిసుధాకరాలి 7.15 లయవిన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత క్విజ్ఞ 8.30 పయోలిన్

మ. 11.45 చిత్రతరంగిణి 12.00 వేణువు 1.00 వనితావాణి 1.40 పసిడి పంటలు 2.01 వేణువు

సా. 5.30 వయోలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 కబ్బలత 7.15 పంటసీమ 7.45 యువవాణి 9.15 సంగీత కచేరి 10.35 జనగణమన

ఉ. 6.00 వందేమాతరం 6.45 తమిళ మనం 7.00 సంగీతామృతం 7.30 ఎమ్. జె. రావు 8.45 చిత్రగానం 9.15 మెల్లిపై

మ. 12.00 వీణ 12.35 భక్తి గేయాలు 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 వాద్యసంగీతం 3.00 గాత్రం

సా. 5.00 గాత్రం 6.00 విరామసంగీతం 6.45 చిత్రగానం 8.00 అటలపోటీ 8.15 గాత్రం 9.15 నాదస్వరం 10.35 భక్తిగేయాలు 11.00 జనగణమన.

RAJASTHAN STATE LOTTERIES

రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేదీ: 21—5—1971
రూ. 5,000 స్వీకర్త ఒకటి
నం. D 309887
రూ. 1000 స్వీకర్త పొందిన 4 నంబర్లు
E 162838 A 282449
B 013051 C 187302
సగటు టికెట్‌లకు పై నంబర్లకు ఒక్కొక్కటికి రూ. 50 వంతున 20 కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్, స్టేట్ లాటరీస్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

మూలశంకకు త్వరగా వస్తుకమైన హెడన్‌సాతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

కావలెను

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారికి బస్సులు నడిపే డ్రైవర్ల, ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. కావలసిన సంఖ్య — ఆరు (6)
2. అర్హతలు — 1. స్వతంత్రముగా సెలూన్ ప్రైవేటుగానుకాక సంస్థ ఇంచిన అప్పు రకములైన ప్రింటింగు మిషనులన్నింటిని ఉపయోగించగలిగి యుండవలెను. మరియు 2. వర్క్‌తో పనిచేయు యంత్రములందు కనీసము గంటకు 1500 కాపీలు సరాసరిగా నడుపగలిగి యుండవలెను.
3. వయస్సు — తేది 1—7—1971 నాటికి 18 నుండి 30 యేండ్ల వయస్సు. షెడ్యూల్డులకులము/షెడ్యూల్డు తెగలకు తెలుగు అభ్యర్థులకందరికి వయోపరిమితి 5 యేండ్లవరకు పొడిగింపు జరుగును.
4. జీతము మొదలు — రు. 80—3—116—4—120 పనిచేయు కాలపు శేషన్ ఉద్యోగులకందరకు యివ్వబడు వేతనాలు అలవెన్సు యివ్వబడును. కనీస వేతనపు అధమ జీతభత్యముల మొత్తం కలిసి నెలకు రు. 182 వుండగలదు.
5. దరఖాస్తులు — దరఖాస్తులు నిర్ణీత ఫారములందే దాఖలు చేయవలెను. పనిచేయు ఫారములకు పెట్టుబడికటికి మూడు రూపాయలు పంపుచున్న పోస్టలు ఆర్డరునంపి, పొందవచ్చును. ఈ పోస్టు ఆఫీసు, ఆర్.టి.సి., మజీదాబాద్, హైదరాబాద్—20 వారికి చెల్లించవలెను. దరఖాస్తు ఫారములు జారీకి, రోజుకుగా లేక ఎం. ఓ. గా చేయబడు చెల్లింపులు అందుకొనబడవు. పూర్తిగా దరఖాస్తు ఫారములను రిక్రూట్‌మెంటు అండ్ ట్రేనింగ్ ఆఫీసరు వారి నుండి, వ్రాతమూలకమైన దరఖాస్తు, తగిన స్టాంపులు అంటించి, స్వంత అక్షరములగల (20—25 సైజులుగల 23 సెం.మీ. X 10 సెం.మీ.) కవరుపై పోస్టల్ ఆర్డరునపు జతపరిచి పంపవలెను. ఇది పనికి ప్రభుత్వ ఉద్యోగములందుగాని, లేక పబ్లిక్ సెక్టర్ అండర్ టేకింగులందుగానిఉద్యోగములందువున్నవారు తమ అధికారుల ద్వారా సక్రమముగా తమ దరఖాస్తులను పంపవలెను. దరఖాస్తులు దాఖలు చేయుటకు ఆఖరు తేది 4—6—1971.

జనరల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదార్లు మరియు భవనములు)

టెండరు నోటీసు నెం. 6/71-72 తేది 11-5-71

టెలిగ్రాం సూపర్‌వేస్ టెలిఫోన్ : 20326

పీలువేసిన టెండరులు, లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై గుంటూరు, రహదారులు భవనములశాఖ, నేషనల్ హైవేస్ సర్కిలు, సూపరింటెండింగ్ ఇంజనీరువారిచే ఈ క్రింద నుదహరించిన పనులకు, ఎడురుగా సూచించిన ప్రకారము రిజిస్టరయిన కాంట్రాక్టర్లనుండి తేది 7—7—71 మధ్యాహ్నము 3 గంటలకు (I. S. T.) గుంటూరులో వారి కార్యాలయం వద్ద తీసుకొనబడును. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సివిల్ పనులకు సరిలగు క్లాసులో కాంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజా పనులశాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కాంట్రాక్టర్లు వారి ఫనితను మరియు ఈ దిగువ పనులలో అనుభవమును (రుజువరచుచు, సూపరింటెండింగ్ ఇంజనీరుగారికి సంతృప్తికరమగు దాఖలా టెండరు షెడ్యూలు దరఖాస్తులతోపాటు జతపరచవలెను.

వ. నెం.	పని పేరు	టెండరు ఖరీదు అమ్మకమునుమున్నుతో సహా	దరావతు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	టెండరుపెట్టుటకు అర్హత గల్గిన కాంట్రాక్టరు.
1.	డిస్ట్రిక్టు పోలీసాఫీసు భవనముల నిర్మాణం (ఒకటవ అంతస్తు రెండవ అంతస్తులలో) ఒంగోలు—	రూ. పై రూ			
2.	పోలీసు డిపార్టుమెంట్ వారి గార్డ్స్ మరియు బెట్ ఆఫ్ ఆర్డర్స్ క్వార్టర్ల నిర్మాణము (మొదటి అంతస్తు మాత్రం) ఒంగోలు—	51—50	8350	15 నెలలు	iii తరగతి
3.	అసిస్టెంట్ రిజర్వు సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ క్వార్టర్లు పి కొండపి (31 పెంబర్లు) పి1, పి2, పి3, పి4, పి5, పి6, పి7, అను బ్లాకులలో— (ఒక్కొక్క బ్లాకునకు వాట్లు క్వార్టర్లు) మరియు ఒక పిరబ్లాకు (3 క్వార్టర్లు గలది) ఒంగోలు—	51—50	11600	21 నెలలు	iii తరగతి

టెండరు షెడ్యూలు కోరుకు సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదారులు భవనములు, నేషనల్ హైవేస్ సర్కిలు, గుంటూరు—4 వారికి 18—6—71 మధ్యాహ్నం 3 గంటలలోగా చేరునట్లు దరఖాస్తులు పంపవలెను. దరఖాస్తులలో టెండరు షెడ్యూలు ఖరీదు తేదీ కాలములో సూచించిన విధముగా పిన్‌క్యూటేడ్ ఇండియన్ (రహదారులు భవనములు) స్పెషల్ బిల్డింగ్స్ డివిజన్, ఒంగోలువారి ఖాతా To Other Remittances క్రింద జమచేసిన చెలాన్ మాత్రము టెండరు నోటీసులో జతపరచవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు, ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూలు తేది 23—6—1971 నుండి 30—6—71 వరకు పైన ఉదహరించిన సూపరింటెండింగ్ వారి కార్యాలయములో ఆఫీసు పనివేళలో పొందవలెను. పోస్టు ద్వారా షెడ్యూలు పంపబడదు.

(సం.) టి. శ్రీనివాస మొదలి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. (రహదార్లు భవనములు)
నేషనల్ హైవేస్ సర్కిల్,
గుంటూరు — 4.

బ

పరిశ్రమలలో శాంతికి కేంద్ర ప్రభుత్వ కృషి

ఢిల్లీ సమావేశంలో సంస్థాధిపతుల హర్షం

న్యూఢిల్లీ, మే 23: పారిశ్రామిక సంబంధాలకు సుస్థిర ప్రాతిపదికను ఏర్పాటు చేయటం ద్వారా పరిశ్రమలలో ప్రశాంతతను నెలకొల్పాలని కేంద్రకార్మికశాఖ చేసిన ప్రతిపాదనను యీ నెల 21వ తేదీన ఇక్కడ జరిగిన సమావేశంలో సంస్థల నిర్వాహకుల ప్రతినిధులు హర్షం తెలియజేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన కేంద్ర కార్మిక మంత్రి శ్రీ భాదిల్కర్ ప్రసంగిస్తూ దేశంలో ప్రస్తుతంవున్న ఆర్థిక పరిస్థితులను, ఆర్థిక ప్రగతికై ప్రభుత్వం చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని యీ అంశాన్ని సంస్థల నిర్వాహకులు పరిశీలించాలని కోరారు.

భారత సమాజాన్ని శాంతియుత పద్ధతులలో పరివర్తనం చెయ్యవలసిన లక్ష్యాన్ని సాధించటానికై ప్రభుత్వం అమలు జరుపుతున్న కార్యక్రమంలో సంస్థల యజమానులు కూడా పాలుపంచుకోవాలని శ్రీ భాదిల్కర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో కార్మిక నాయకులతో పాటు భారత సంస్థల యజమానుల సమాఖ్య ప్రతినిధులు, అఖిలభారత ఉత్పత్తిదారుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

పలుకర్మాగారాలు మూసివేయబడటానికి యజమానుల తరఫున యివ్వబడిన సంజాయిషీ పట్ల తమకు సంతృప్తి కలుగలేదని కేంద్రకార్మిక మంత్రి కొన్ని విషయాలలో తప్పనిసరిగా కర్మాగారాల మూసివేయవలసిన పరిస్థితులు ఏర్పడిన మాట నిజమే. అయితే తమకు అందిన సమాచారం ప్రకారం కొన్ని సంస్థల నిర్వాహకులు చట్టా వ్యాపారం సాగించి తమ్మలంగా సంభవించిన నష్టాన్ని సంస్థలనెత్తిన రుద్దివేట్లు తెలుస్తున్నది. అటువంటి సమయంలో ప్రభుత్వం వీటిని స్వాధీన పర్చుకుని వీటిని నిరుద్యోగ పరిష్కార సంస్థలుగా నిర్వహించవలసి వుంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

చర్చకు శ్రీ నానజోహెచ్ తాతా ప్రారంభిస్తూ దేశపు ఆర్థిక ప్రగతి సమస్యలపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యుద్ధ దృష్టి ధృవ్వి అమలపరిస్తు సంస్థాధిపతులు హర్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సంపదలేనిదే సోషలిజానికి అర్థం లేదని ఆయన అన్నారు. ఉద్యోగులు, యజమానుల మధ్య గల వివాదాలలో కార్మిక మంత్రి నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నందుకు ఆయన కృతజ్ఞత తెలపారు. అధికారుల ద్వారా కార్మికులకు సహాయంచేసే పద్ధతి ప్రభుత్వంవిడనాడాలనిశ్రీ తాతా కోరారు.

అఖిలభారత ఉత్పత్తి దారుల సంఘం తరఫున శ్రీ కె. ఎన్. మోడి ప్రసంగిస్తూ కార్మికులు కష్టపడి పని చేస్తే ఎక్కువ వచ్చిన లాభాలలో కార్మికులకు ఎక్కువ వాటా యివ్వటానికి ఉత్పత్తిదారులు సిద్ధమేనని అన్నారు.

—:o:—

వీలైనంత త్వరగా బీహార్ ప్రభుత్వాన్ని పడగొట్టాలి

మహామాయ ప్రసాద్‌సిన్హా ప్రకటన

పట్నా, మే 23: శ్రీ కర్పూరీఠాకూర్ నాయకత్వాన గల బీహార్ ప్రభుత్వం అన్యాయ చర్యలకు, అణచివేత చర్యలను అవలంబిస్తున్నందున దానిని సాధ్యమైనంత త్వరలో పడగొట్టాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ మహామాయప్రసాద్‌సిన్హా (ఎం. ఎల్. ఎ.) నిన్న విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

బీహార్‌లో యిప్పుడు సరిపాలనలోవున్నంత అసమర్థత మున్నెన్నడూ లేదని, కుంటరమైన దాడులు జరుగని రోజు లేదని అప్పులకు ప్రాణాలకు భద్రత లేదని శ్రీ సిన్హా అన్నారు. కొత్త కాంగ్రెసులో చేరాలని నిర్ణయించుకున్నారా అని అడుగగా యింకా లేదని ఆయన అన్నారు.

—:o:—

కృష్ణానది స్నాన ఘట్టంలోని శవం

బందరు కళాశాల లెక్చరర్‌గా గుర్తింపు

విజయవాడ, మే 23: కృష్ణానదిస్నాన ఘట్టంలో మొన్నటి రోజున తేలిన మృతదేహం, బందరు, హిందూకళాశాలలో,తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్న శ్రీ ఉడత్తు వెంకటసుబ్రహ్మణ్య పాండురంగవిఠలరావుదిగా, ఒకటవ పట్టణ పోలీసువారు గుర్తించారు.

ఆయన పంట్లాము జేబులోనుంచి, ఆయన ఆధ్రసుకల రాగితం రూ 6 లను పోలీసులు బయటికి తీశారు. ఆ అడ్రసుబట్టి బందరులో ఆయన భార్యకు కబురు పంపగా, విజయవాడ వెళ్ళినట్లుగా సమాధానం వచ్చింది. ఆ నిజాటలు, ఆమను యిక్కడికి రప్పించి ఆ మృతదేహాన్ని పరిశీలించారు.

ఆయన ఎమ్. ఎ. పట్టభద్రుడు. వయస్సు 40 సం.లు ఉంటాయని పోలీసు వర్గాలవారు చెప్పారు. ఇది ఆత్మహత్య అని భావిస్తున్నా, ఆత్మహత్యకు తగిన కారణా లేమీ కన్పించటంలేదని అంటున్నారు.

అనుమానాస్పద పరిస్థితులలో మరణించినట్లుగా 174 సి.ఆర్. పి. సి. క్రింద సబ్‌ఇన్స్పెక్టర్ శ్రీ పి. కె. టి. చౌదరి కేసు రిజిస్టర్‌చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

యు. పి. కొత్త మంత్రులకు త్వరలో శాఖల కేటాయింపు

లక్నో, మే 23: తాము ఢిల్లీ నుండి తిరిగివచ్చాక ఈ నెల 21వ తేదీన ప్రమాణ స్వీకారం చేసిన కొత్తమంత్రులకు శాఖలు కేటాయించవలసిన ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న ప్రకటించారు.

మంత్రుల శాఖల కేటాయింపును తాము దాదాపు పూర్తి చేశామని ప్రస్తుతం నైనిటాల్‌లో వున్న రాష్ట్ర గవర్నర్ ఆమోదాన్ని పొందటానికి ఏర్పాట్లు చేశామనీ ఢిల్లీకి బయలుదేరకముందు శ్రీ త్రిపాఠి విలేకరులకు తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్ నుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సమావేశాన్ని ప్రధాని ఏర్పాటు చేశారని, ఆ సమావేశంలో పాల్గొనటానికి తాము ఢిల్లీ వెడుతున్నామని శ్రీ త్రిపాఠి తెలియజేశారు.

ప్రమాణ స్వీకారోత్సవంలో ఉపమంత్రిగా నియమించిన వ్యక్తి ప్రమాణ స్వీకారానికి నిరాకరించడం గురించి విలేకరులు ప్రశ్నించగా తమ మనస్తాపం గురించి ఆయన తమతో ప్రస్తావించి వుండవలసింది అని ముఖ్యమంత్రి అన్నారు.

ఇతర పార్టీల నుండి వచ్చి కొత్త కాంగ్రెసులో చేరిన వారికి మంత్రి పదవుల విషయంలో కోటా నిర్ణయించారా అని ఒక విలేఖరి అడిగారు. కోటాఅంటూ ఏదీ లేదనీ అందరూ కాంగ్రెసు వాదులే నని ముఖ్యమంత్రి అన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ మంత్రివర్గ విస్తరణ విషయంలో కొన్ని వర్గాలలో అసంతృప్తి వుండటం సహజమని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

—:o:—

పాక్ ఆర్థిక స్వావలంబన పెంపుదలకై చర్యలు

కరాచీ, మే 23: పాకిస్తాన్‌లో ప్రస్తుతం వున్న ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు తీసుకొనదగు చర్యలపై కొన్ని సూచనలు చేయడానికి నిన్న ఇక్కడ పాకిస్తాన్‌లోని ప్రభుత్వ అధికారులు ప్రముఖ వ్యాపారస్థులు చర్చలు జరిపారు.

ఎగుమతులు ఎక్కువ చేయటంద్వారా అంతర్జాతీయ ద్రవ్యాన్ని ఎక్కువగా సమకూర్చుకొనగలమని వ్యాపారస్థులుసూచించినట్లుగా అధికార వర్గాలద్వారా తెలిసినట్లు వార్తాసంస్థలు పేర్కొన్నాయి.

నిన్నటితో పూర్తిఅయిన రెండు రోజుల సమావేశంలో నిన్నటి రోజున అమెరికా బ్రిటన్‌లలో పర్యటించి వచ్చిన పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్, ఆర్థిక సలహాదారు శ్రీ ఎమ్. ఎమ్. అహమ్మద్‌కూడా పాల్గొన్నారు.

సౌదీఅరేబియా రాజు ఫైజల్ రాబోవు మంగళవారం నాడు ఇక్కడకు వస్తారని, 'డైలీన్యూస్' అనే కరాచీ వార్తాపత్రిక ప్రకటించింది.

పాకిస్తానీ ఆర్థిక స్వావలంబనను పెంచుటకు వివిధ ముస్లిమ్ రాజ్యాలు తమ ఆర్థిక సహాయాన్ని పెంపు చేయడానికి నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తున్నది.



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ నెల 15 న న్యూఢిల్లీలో డాక్టర్ సదీమోహన్ ముఖర్జీకి (కలకత్తాలోని కలరా పరిశోధక సంస్థ మాజీ-డైరెక్టరు) వైద్యరంగంలో చేసిన అపూర్వ కృషికిగాను అవార్డును బహూకరిస్తున్న దృశ్యం.

హిందీలో మంత్రి పదవుల పేర్లు చట్ట విరుద్ధం ; రాజ్యాంగ విరుద్ధం

రాష్ట్రపతి ఉత్తర్వును ఉపసంహరించాలని ప్రధానికి కరుణానిధి లేఖ

న్యూఢిల్లీ, మే 23: కేంద్రమంత్రి పదవులకు హిందీపేర్లను నిర్ణయిస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు విషయమై తమిళనాడులో తీవ్రమైన అసంతృప్తి పెరుగక ముందే యీ ప్రకటనను ఉపసంహరించేందుకు ప్రధాని అంగీకరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి శ్రీమతి ఇందిరాగాంధికి ఒక లేఖవ్రాశారు.

రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు 1963 అధికార భాషా చట్టంలోని 3వ విభాగాన్ని స్పష్టంగా అతిక్రమిస్తున్నది. అందుచేత యీ ఉత్తర్వు న్యాయ విరుద్ధం. స్వర్గీయ నెహ్రూ యిచ్చిన హామీలను యీ ఉత్తర్వు అతిక్రమిస్తున్నది అని శ్రీ కరుణానిధి తమ లేఖలో స్పష్టం చేశారు.

కేంద్రమంత్రుల పదవులకు హిందీ పేర్లను నిర్ణయించటం 196 అధికార భాషా చట్టం ప్రకారం చెల్లదు. కేంద్ర ప్రభుత్వ నియమావళి ప్రకారం యింగ్లీషు పేర్లే కొనసాగ వలసి వున్నది. అయితే ఇంగ్లీషుతోపాటు హిందీ పదాలనుకూడా వాడవచ్చునేమోకాని పూర్తిగా హిందీనే వాడటం చట్టప్రకారం చెల్లదు అని ఆయన తమ లేఖలో స్పష్టం చేశారు.

ఉదాహరణకు ఇంగ్లీషు పదమైన ప్రైమినిస్టర్‌కు ప్రధానమంత్రి అని హిందీ పదాన్ని వాడారు. రాజ్యాంగంలో ప్రైమినిస్టరీ అనేవుందికాని ప్రధానమంత్రి అని లేదు. కాబట్టి రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధం కూడా అవుతుంది అని తమిళనాడు ముఖ్యమంత్రి అన్నారు.

ఇ చెజియన్ ఏర్పా

కూనూర్, మే 23: కేంద్రమంత్రి పదవులకు హిందీ పేర్లు నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్ మరొక రూపంలో హిందీని బలవంతాన రుద్దడమేనని తమిళనాడు కార్మిక మంత్రి శ్రీ ఎన్. వి. నటరాజన్ తీవ్రంగా విమర్శించారు.

ఈ నోటిఫికేషన్‌ను ఉపసంహరించి, నిర్మాణాత్మకమైన జాతీయ కృషిపై దృష్టిని కేంద్రీకరించవలసిందని, ఆయన ప్రధానిని కోరారు. ఆయన నిన్న ఇక్కడ తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు అన్నాదురైకి విగ్రహాన్ని ఆవిష్కరించారు.

కేంద్రాలకు ఇతోధిక అధికారాలు వుండడం అవసరమని, రక్షణ, విదేశీ వ్యవహారాలు, రవాణా విషయాలన్నీ మాత్రమే కేంద్రం బాధ్యత వహించాలని ఆయన ఉదాటించారు. ఇందుకు రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేయాలని, అప్పుడు సోషలిజం మనగలుగుతుందని ఆయన చెప్పారు.

కేంద్ర మంత్రులు, మంత్రిత్వ శాఖల హిందీ పేర్లను పార్లమెంటు సభ్యులు విధిగా ఉపయోగించాలన్న నిర్బంధం లేదన్న వార్తలను డి. ఎం. కె. పార్లమెంటరీ పార్టీ ఉపనాయకుడు శ్రీ ఇరా చెజియన్ నేడు మద్రాసులో ఖండించారు.

ప్రశ్నలు మొదలైనవి వేసేటప్పుడు, హిందీ పేర్లను ఉపయోగించాలని పార్లమెంట్ సభ్యులను కోరుతున్నట్లు మే 15 తేదీగల ప్రభుత్వ బులెటిన్‌లోని 2 వ భాగంలో స్పష్టంగా వున్నదని ఆయన అన్నారు.

ప్రభుత్వ సర్క్యులర్లు, నోటిఫికేషన్లు పూర్తిగా ఉపసంహరించుకుంటే తప్ప సభా కార్యక్రమాలలో ఇంగ్లీషు పేర్లకు స్థానం వుండదని ఆయన చెప్పారు.

ఈ సర్క్యులర్‌కు నిరసన తెలుపుతూ సభాపతికి, ప్రధానికి డి. ఎం. కె. పార్లమెంటు సభ్యులు పెట్రోగ్రాంలు పంపారని ఆయన వెల్లడించారు.

కేంద్రమంత్రుల ఇబ్బంది

కొందరు కేంద్ర మంత్రులకు తమ పదవులు, శాఖల హిందీ పేర్లు ఉచ్చరించడం కష్టంగా వున్నదని, తమిళనాడు టూరిజం శాఖామంత్రి శ్రీ కె. రాజారామ్ నేడు మద్రాసులో పేర్కొన్నారు. ఈ హిందీ పేర్లు తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం పంపిన సర్క్యులర్ పట్ల కొందరు కేంద్ర మంత్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారని, తమతో ముందుగా చర్చించకుండా ఈ మార్పు చేసినట్లు కొందరు తెలిపారని ఆయన చెప్పారు.

భాషా సమస్యను ప్రస్తుతం మర్చిపోవాలి

సర్దార్ ఉజ్జల్‌సింగ్ సలహా

మద్రాసు, మే 23: ప్రస్తుతానికి భాషా సమస్యను మన మనస్సుల నుండి తొలగించి ఆ సమస్య విషయాన్ని పూర్తిగా మర్చిపోవాలని తమిళనాడు గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ నిన్న సలహా యిచ్చారు.

మద్రాసు నుండి బయలుదేరే ముందు తమ గౌరవార్థం జరిగిన విందులో ఆయన ప్రసంగిస్తూ దేశంలో ఆంగ్లభాష సహాధికార భాషగా కొనసాగగలదని స్వర్గీయ నెహ్రూ యిచ్చిన హామీని విశ్వాసంతో అమలు జరుపాలని అన్నారు. హిందీభాష మిగిలిన భాషలను అణచివేసి పైకి వస్తున్నదన్న భావం పోతే హిందీపైన గల ద్వేషభావం కూడా తొలగిపోతుందని ఆయన అన్నారు.

స్వర్గీయ నెహ్రూ యిచ్చిన హామీలను అంచలజరుపక పోవటం వలనిదికాదని ఆయన కేంద్రానికి సలహా యిచ్చారు.

1966లో రాష్ట్రంలో 9 నుండి 11వ తరగతి వరకు చదివే విద్యార్థులలో 97 శాతం హిందీని ఎన్నిక విషయంగా చదివారు. అయితే ఉత్తరాది వారి దోరణి వలన యిప్పుడే ప్రజలు హిందీని గెంటి వేయాలన్న నిర్ణయానికి వచ్చారు అని కూడా శ్రీ ఉజ్జల్ సింగ్ అన్నారు.

—:o:—

మద్రాసు, మే 23: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల కోర్కెలను సమర్థిస్తూ మద్రాసు నగరంలోని, నాన్‌గెజిటెడ్ ప్రభుత్వ ఉద్యోగులు, నిన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు.

పంచాయతీ వ్యవస్థ పటిష్టం చేయవలసిన ఆవశ్యకత

—మంత్రి వెంగళరావు వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: రాష్ట్రంలో పంచాయితీరాజ్య వ్యవస్థను పటిష్టం చేసి, ప్రజ రుజ్జీవింపచేయవలసిన ఆవశ్యకతను గూర్చి రాష్ట్ర ఆంతరంగికి వ్యవహారాల మంత్రి శ్రీ వెంగళ వెంగళరావు గొక్కి వక్కాణించారు.

పట్టంచేరు పంచాయితీ సమితి సమావేశంలో నిన్న మధ్యాహ్నం ఆయన మాట్లాడుతూ, పంచాయితీరాజ్య సంస్థలలో రాజకీయాలు ఎక్కువ కావడము, రాష్ట్రప్రభుత్వ గ్రాంట్ల విషయంలో వాటి పట్ల చిన్నచూపు ప్రదర్శించడం, పంచాయితీరాజ్య వ్యవస్థలో పని చేస్తున్న అధికారులకు ప్రజాసేవా తత్పరత లోపించడము మూలాన పంచాయితీ రాజ్యంలో ప్రజల కు విశ్వాసంపోతున్నదనిఅన్నారు ఈ లోపాలను సవరించుకొని వ్యవస్థను పటిష్టం చేసి ఫువరుజీ వింపచేయాలని, అప్పుడే ప్రభుత్వ వైఖరిలో కూడ యీ సంస్థలపట్ల మార్పు వస్తుందని మంత్రి చెప్పారు.

దేశంలో, రాష్ట్రంలో గ్రామాల పురోభివృద్ధి, వికాసం, పంచాయితీరాజ్య ద్వారా మాత్రమే సాధ్యం కాగలదని దృఢంగా విశ్వసించే వారిలో తామొకరమని శ్రీ వెంగళరావు ప్రకటించారు. పంచాయితీరాజ్య సంస్థలలో పదవులలో వున్నవారు, నీతి, నిజాయితీ,దక్షత గల నాయకులుగా రూపొందాలని ఆయన హితవు చెప్పారు. ప్రజల సేవారంగంలో పని చేస్తున్న ఏ కార్యకర్తలకైన తమ హయాంలో జరిగిన మంచి పనులే కీర్తి ప్రతిష్టలను ఆర్జించి పెట్టగలవని మంత్రి చెప్పారు.

పట్టంచెరు పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ ఏ. రామచంద్రారెడ్డి మంత్రికి స్వాగతం చెప్తూ, సమితి రూపొందించిన ఖరీఫ్ పంటల కార్యక్రమాన్ని సభ్యులకు వివరించారు. మెదక్‌జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. చక్రవర్తి కూడ సమావేశంలో ప్రసంగించారు.

తరువాత సాయంత్రం మంత్రికూపంగి గ్రామ విద్యుద్దీకరణ పథకాలకు ప్రారంభోత్సవం చేశారు.

—:o:—

శ్రీనివాస బాలవిద్యాలయంలో బుద్ధ జయంతి

విజయవాడ, మే 23: జీవులను సృష్టించలేని వారికి వాటిని సంహరించటానికి హక్కులేదని బుద్ధ భగవానుడు ఎలుగెత్తి చాటాడని ఇక్కడ శ్రీనివాస బాల విద్యాలయంలో బాలబాలికలు నిర్వహించిన బుద్ధజయంతి ఉత్సవంలో విద్యాలయ కార్యదర్శి డాక్టరు జి. వి. గోపాలశర్మ ఉద్ఘాటించారు. శాంతి, అహింసలు మూర్తీభవించిన వ్యక్తి బుద్ధ భగవానుడని ఆయన కీర్తించారు.

బాలబాలికలు బుద్ధునిపై పాడిన గేయాలు, ప్రదర్శించిన అభినయంతో సభా కార్యక్రమం ప్రారంభమయింది. శ్రీమతి చెరుకుమల్లి నాగిలక్ష్మి, కుమారి గుంటూరు భవాని ప్రసంగించారు.కుమారి శ్రీ ప్రతి ప్రసూనరావు ఆధ్వర్యం వహించారు.

సరిహద్దుల రక్షణకు భారత్ దీక్షాకంకణం

రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ ఉద్ఘాటన

విశాఖపట్నం, మే 23: మన సరిహద్దులను ఎవరు ఏమాత్రం అతిక్రమించినా త్రిప్పికొట్టడానికి భారత్ సదుదీయదని రక్షణశాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టం చేశారు.

భారత నౌకాదళం అప్రెంటిస్ శిక్షణ పాఠశాలకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం గావించారు. మన సరిహద్దులలో మనకు చైనా పాకిస్తాన్ శత్రు దేశాలున్నాయని కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

రెండు దశాబ్దాల క్రితంవరకు హిందూ మహాసముద్రం ప్రమాదరహితమైనదిగా భావించడం జరిగిందని, అయితే ప్రస్తుతం అలాకాదని అన్నారు. మన నౌకాబలం తక్కువయినదేమీకాదన్నారు. భారత నౌకాదళం ప్రముఖపాత్ర వహించవలసి ఉన్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు. ఎట్టి దాడి పనైనా ఎదుర్కొనగల స్థితిలో ప్రస్తుతం భారత్ ఉన్నదన్నారు. మన నౌకాదళం కూడా తిప్పికొట్టగల స్థితిలో ఉన్నదన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థుల విషయం ప్రస్తావిస్తూ వారిని తిరిగి పంపివేసే విషయం భారత్ యోచించవలసి ఉందన్నారు.

అప్రెంటిస్ పాఠశాలలో స్థానికులకు ఎక్కువగా అవకాశం ఇవ్వడం తమకు ముదావహంగా ఉన్నదన్నారు. (స్వ.వి.)

విజయవాడ ఆటోక్లబ్

విజయవాడ, మే 23 : విజయవాడ ఆటోక్లబ్‌కు 1971—72 సంవత్సరానికి శ్రీయుతులు పి. వెంకటరాయులు (అధ్యక్షులు), వి. ఎస్. ఆర్. శాస్త్రి (ఉపాధ్యక్షులు) కె. మంగరాజు (కార్యదర్శి) ఎ. మోహనరావు (సంయుక్త కార్యదర్శి), టి. బాల సత్యనారాయణ (కోశాధికారి)గా ఎన్నికైనారు.

శ్రీయుతులు జె. వి. ఎస్. కె. బాపన్నారావు, ఎ. ఆర్. ఎస్. శర్మ, ఎన్. మురళీకృష్ణ, ఎం. పూర్ణచంద్రరావు, యు. మధుసూధనరావు, జి. ధర్మారావు, కె. లాల్ మోహన్ గారలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

నలువైపుల పట్టణ ప్రవేశ తావులలో విజయవాడకు స్వాగతం అనే బోర్డులు నెలకొల్పటానికి నిశ్చయించి అందుకు శ్రీయుతులు కె. లాల్‌మోహన్ (3 బోర్డులు) జె. వి. ఎస్. కె. బాపన్నారావు (1 బోర్డు) టి. కాశి విశ్వనాథం (ఒక బోర్డు) యు. మధుసూధనరావు (1 బోర్డు) ఎ. రాజగోపాలరావు (1 బోర్డు) గారలు విరాళం యివ్వటానికి అంగీకరించారు.

గాంధిజీ ఆశయాల ప్రభావం

శ్రీ కుళంలో విద్వద్గోష్ఠి

శ్రీకాకుళం, మే 23: "గాంధి ఆశయాల ప్రభావం అన్ని సమస్యలపై సమాచార, ప్రసారశాఖకు చెందిన ప్రచారశాఖవారి ఆధ్వర్యంతో ఇక్కడగల వారి కార్యాలయంలో 20వ తేది నోష్ట్రి జరిగింది. పౌర సమాచార వ్యవస్థ చైర్మెన్ శ్రీ బి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

"శాంతియుతంగా జీవించాలని యుద్ధాలు జరుగకుండా నివారించాలన్న గాంధి ఆశయాల నుంచి ప్రపంచ రాజ్యాలు అన్నీ నేర్చుకున్నాయని, పూజ్యబాపూజీ అడుగుజాడలతో భారతదేశం ఒక్కటే శాంతియుత పద్ధతుల ద్వారా స్వరాజ్యాన్ని సాధించినదని, ప్రపంచంలో ఏ దేశంకూడా అలా సాధించలేదని గాంధి శతజయంత్యుత్సవ సంవత్సరంలో, మత కల్లోలాలు, ప్రాంతీయ విభేదాలు పెత్తనపెరగడం దురదృష్టకరమని ఆర్. డి. వో. శ్రీ ఐ. వరసింహారావు పదస్సును ప్రారంభిస్తూ అన్నారు.

గాంధి మరణించిన తరువాత దేశంలో జరిగిన సంఘటనలను వర్ణిస్తూ జిల్లా మజిస్ట్రేట్ శ్రీ శంకరభగీరథరావు పద్యాలు చదివారు. ఈయన ప్రసంగిస్తూ గాంధిజీ వేదాంతి, శాస్త్రవేత్త, రాజకీయ నేత, ప్రపంచంలోని అందరూ ప్రేమించే ప్రజానాయకుడని అభివర్ణించారు.

శ్రీయుతులు వై. వి. శాస్త్రి, ఎస్. ఐ. జి. కృష్ణ, డి. విశ్వనాథం, ఎ. వి. కోటారెడ్డి, వి. ఎస్. రావు, జి. పుండరీకాక్షయ్య,ఎ. సి.మోహలి ప్రభృతులు గాంధి సిద్ధాంతాల ప్రభావం గూర్చి ప్రసంగించారు. సమాచారశాఖ ఉద్యోగి శ్రీ ఎస్.రామారావు వందన సమర్పణచేశారు.

వజ్రాలు
వజ్రాలు
వజ్రాలు
బంగారు నగలు
బంగారు నగలు
బంగారు నగలు
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వెండి సామాగ్రి
వీకమ్‌సీ జ్యూయలర్స్
■ 112, నేతాజీ రోడ్, మద్రాసు-1 ఫోన్ : 31406
■ 123, మౌంట్ రోడ్, మద్రాసు-6 ఫోన్ : 86242

బారత్‌నుంచి ఉల్లి దిగుమతికి స్వస్తి: శ్రీలంక నిర్ణయం

కొలంబో, మే 23: విదేశీమారక ద్రవ్యం ఇబ్బందుల కారణంగా బొంబాయి ఉల్లిపాయలు (పెద్దవి) దిగుమతిని వెంటనే ఆపివేయాలని శ్రీలంక ప్రభుత్వం నిశ్చయించింది.

ఇంతవరకు ధర తక్కువగా వున్న కారణంగా ఈ రకం ఉల్లిపాయలు భారత్‌నుంచి మాత్రమే శ్రీలంకకు ఎగుమతి అవుతూ వచ్చినవి, యిప్పుడు వీటి ధర పెంచిన కారణంగా ఈ దిగుమతిని నిలుపుదల చేయడం జరిగిందని కూడా అధికార ప్రకటనలో తెలుపడం జరిగింది.

గతమార్చి 16 నుంచి శ్రీ లంకకు పెద్దబొంబాయిఉల్లి, పీర్రపుల్లి (చిన్నవి) ఎగుమతులను భారత రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా పంపాలని భారత విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించిన దరిమిలా ఈ ఉల్లిపాయల ధర పెరిగిందని శ్రీలంక ప్రభుత్వ ప్రకటన తెలిపింది.

ఈ నిర్ణయం కారణంగా తక్కువ ధరకు శ్రీ లంకకు ఉల్లిపాయలు ఎగుమతి చేయడానికి సిద్ధపడే భారత ప్రయివేటు వర్తకుల ఆ విధంగా చేయబాలని స్థితిలో వున్నారని కూడా తెలిపింది.

శ్రీలంకకు మాత్రమే ఈ పద్ధతినివర్తింపచేయడం వివక్షణ చూపడం కాగలదని పేర్కొంటూ భారత్ అధికారులకు శ్రీలంక వాణిజ్యమంత్రిత్వశాఖ ఇందుకు నిరసన తెలిపింది.

అనావృష్టి ప్రాంతాలకు ప్రభుత్వ సహాయం

ఎమ్. ఎల్. ఎ. శ్రీ నిరంజనరావు విజ్ఞప్తి

మచిలీపట్నం, మే 23: డెల్టాప్రాంతంలోను, ప్రత్యేకించి బందరు తాలూకాలోను భూమిశిస్తు బకాయిలను, వాయిదా వేసి, రెండవ పంటకు నీటితీరువను పూర్తిగా రద్దు చేయవలసినదిగా, శాసన సభ్యుడు శ్రీ బి. నిరంజనరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తెనుళ్ళ పట్టణందున కొన్ని వేల ఎకరాల లోని మూడు పంతులపంట దెబ్బతిందని, మిగతాది లకాల ఎర్పాటవలన నష్టపడిందని ఆయన అన్నారు.

రాబోవు పంటకాలంలో రైతులు, మొదటి పంటను వేసుకుచేందుకు వీలుగా, వారికి ప్రభుత్వం తక్కావీ రుణాలను మంజూరు చేయాలని ఒక పత్రికా ప్రకటనలో శ్రీ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బొంబాయి, మే 23: ఇక్కడకు ఈశాన్యంగా 250 కిలోమీటర్ల పైగా దూరంలోని మాలెగాం సమీపంలో నిన్న జరిగిన ట్రక్కు ప్రమాదంలో మృతుల సంఖ్య గాయపడిన 5 గురు ఆసుపత్రిలో పని పోవటంతో 43 కు పెరిగింది. గాయపడిన వారిలో మరో 39 మంది ఇంకా ఆసుపత్రిలోనే వున్నారు.

Interpub/GS/20 Ta

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226